మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 22 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



# విచారణకు సహకరించని ఎమ్మెల్సీ కవిత



● రౌస్ అవెన్యూ కోర్టుకు వివరించిన ఇడి

- కవితకు మరో మూడ్రోజుల కస్టడీ పొడిగింపు
- కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపర్చిన ఇడి
- ఐదు రోజుల కస్టడీ కోరగా మూడ్రోజులకు అనుమతి
- ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నామన్న అధికారులు
- రక్తపోటు పెరిగిందని కోర్టుకు వివరించిన కవిత లాయర్లు

**న్యూఢిల్లీ, మార్చి 23 (ప్రజా మంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పొడగించింది. అలాగే ఆమెకు మెడికల్ చెకప్ చేయిస్తున్నామని ఇడి కోర్టుకు వివరించింది. కస్టడీ ముగియడంతో శనివారం కోర్టులో కవితను హాజరు పర్చిన ఇడి, మరో ఐదు రోజుల కస్టడీ కోరింది. అయితే కోర్టు కేవలం మూడ్రోజులు మాత్రమే అనుమతించింది. అంతకుముందు తమ విచ కవిత సహకరించడం లేద ఆరోపించింది. మహీంద్రతో కలిపి ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ.కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ. 100కోట్లు చేరాయని ఆరోపించింది. కవిత ఫోన్ తరఫు లాయర్ ఆరోపించారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి మిగతా 2లో..

# ప్రజాస్వామ్యాన్ని హత్యచేస్తున్నారు.. ప్రజలు చూస్తున్నారు

- కేజ్రీవాల్ అరెస్టుపై ఆప్ ఆరోపణ
- ఢిల్లీలో రౌడీయిజం మొదలైందని మండిపాటు
- ఈడీ కస్టడీ చట్టవిరుద్ధం
- ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్ సవాల్
- పిటిషన్ అత్యవసర విచారణకు ధర్మాసనం నిరాకరణ

**న్యూఢిల్లీ, మార్చి 23 (ప్రజా మంటలు):** లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత ఆప్ నేతల నిరసనలు మిన్నంటాయి. కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని మోదీ లక్ష్యంగా ఆప్ నేతలు తీవ్రస్థాయిలో విరుచు కుపడు తున్నారు. ఆప్ మంత్రులను అధికార నివాసాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆ పార్టీ నేత సౌరభ్ భరద్వాజ్ ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రజల్లోకి వెళ్లేందుకు అడ్డుకోవడం సరికాదని మండిపడ్డారు. 'ఢిల్లీలో రౌడీయిజం మొదలైంది. పోలీసుల చర్యలో అర్థమవుతోంది. ఇక్కడ శాంతి భద్రతలు అమల్లో లేవు. మీరు మమ్మల్ని పార్టీ ఆఫీసు వెళ్లేందుకు అడ్డుకుంటున్నారు. తమ పార్టీ అభ్యర్థులు లోక్ సభ ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి..? తమను నియంత్రించే అధికారం పోలీసులకు ఎక్కడి నుంచి వచ్చింది. తమ పార్టీ నేతలపై జరుగుతున్న వివక్ష గురించి కేంద్ర ఎన్నికల సంఘం కలుగజేసుకోవాలి. ఇదే అంశం గురించి మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరాం. ఢిల్లీలో పోలీసుల దూకుడుపై ఈసీ చర్యలు తీసుకుం టుందని ఆశిస్తున్నాం అని' సౌరభ్ భరద్వాజ్ ట్వీట్ చేశారు. పార్టీ కార్యాలయానికి సీల్ వేయడం ఏంటీ అని మంత్రి అతిషి మండి పడ్డారు. ఇది రాజ్యాంగాన్ని మిగతా 2లో..



## అరెస్టు ఆశ్చర్యపర్చలేదు

- కేజ్రీవాల్ సందేశాన్ని వెల్లడించిన సతీమణి
- దురుసుగా ప్రవర్తించిన పోలీస్ అధికారి
- తన భద్రతా వలయంలోని సిబ్బంది నుంచి అతడిని తొలగించాలని కోర్టుకు వివరించిన ఢిల్లీ సీఎం

**దిల్లీ మార్చి 23 (ప్రజా మంటలు):** భాజపా నేతలను సోదరసోదరీమణులంటూ దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంబోధించారు. తన అరెస్టు విషయంలో వారిపై ఎలాంటి ద్వేషం చూపించొద్దని కోరారు. అలాగే ఈ అరెస్టు ఆశ్చర్యపర్చలేదన్నారు. ఈ మేరకు ఈడీ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్ సందేశాన్ని ఆయన సతీమణి సునీత చదివి వినిపించారు. "సమాజం కోసం మీ పని కొనసాగించండి. భాజపాను ద్వేషించకండి. వారు మన సోదరసోదరీమణులు. దేశాన్ని బలహీనపరిచే ఎన్నో శక్తులు ఉన్నాయి. జాగ్రత్తగా ఉండండి. అలాంటి శక్తుల్ని గుర్తించి, ఓడించండి. మీ సోదరుడు, కుమారుడినైన నాపై దిల్లీ మహిళలు నమ్మకం ఉంచాలని కోరుతున్నాను. నన్ను సుదీర్ఘకాలం కటకటాల వెనక ఉంచే మిగతా 3లో..

## జైల్లోనే కేజ్రీవాల్‌కు కార్యాలయం..

- కోర్టు అనుమతి కోరుతాం: మాన్

**దిల్లీ మార్చి 23 (ప్రజా మంటలు):** మద్యం కేసులో అరెస్టయిన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవిలో కొనసాగవచ్చా? లేదా? అనే అంశంపై చర్చ నడుస్తోంది.కేజ్రీవాల్‌ను ఈడీ కస్టడీకి తరలించిన నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేయాలని భాజపా డిమాండ్ చేస్తుండ గా.. ఆప్ మాత్రం జైలు నుంచే పరిపాలన చేస్తారని చెప్తోంది. తాజాగా దీనిపై ఆప్ నేత, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్

## అవినీతికి ఎదురేగి.. అందులోనే మునిగిపోయి..

- అవినీతి కేసులోనే కేజ్రీవాల్ అరెస్టు విడ్డూరం : అన్నా హజారే

**దిల్లీ మార్చి 23 (ప్రజా మంటలు):** దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే మరోసారి విరుచుకుపడ్డారు.అవినీతి వ్యతిరేక 'జన్‌లోక్‌పాల్' ఉద్యమంలో భాగమైన ఆయన.. ఇప్పుడు అవినీతి కేసులోనే అరెస్టు కావడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. కోట్లాది మంది ప్రజలకు నమ్మక ద్రోహం చేశారని, ఆయన రాజకీయ ఆశయాలు 2011 నాటి ఉద్యమాన్ని నాశనం చేశాయని ఆరోపించారు. ఈ కేసులో సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు."దిల్లీ మిగతా 3లో..

## మరో ముగ్గురు అభ్యర్థులున ప్రకటించిన కెసిఆర్

- హైదరాబాద్ మినహా 16 స్థానాలకు అభ్యర్థుల ఖరారు
- సికింద్రాబాద్‌కు పద్మారావు..భువనగిరికి క్యామ మల్లేశం
- నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పేరు ప్రకటన



**హైదరాబాద్, మార్చి 23 (ప్రజా మంటలు):** లోక్‌సభ ఎన్నికలకు బిఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక పూర్తయ్యింది. హైదరాబాద్ మినహా అన్ని స్థానాలను ప్రకటించారు. దీంతో 16 స్థానాలకు అభ్యర్థుల ఖరారు పూర్తయ్యింది. తాజాగా ముగ్గురు అభ్యర్థులను కెసిఆర్ ప్రకటించారు. తొలుత సికింద్రాబాద్‌కు పద్మారావును తరవాత ఇద్దరు అభ్యర్థులను భారాస ప్రకటిం చింది. భువనగిరి నుంచి క్యామ మల్లేశ్, నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పోటీ చేస్తారని అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఇప్పటి వరకు

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..



- అటవీప్రాంతంలో భద్రతా బలగాల కూబింగ్
- ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి
- భారీగా ఆయుధాలు స్వాధీనం

**బీజాపూర్,మార్చి 23 (ప్రజా మంటలు):** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించగా.. పొరుగున ఉన్న సుక్మా జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారని పోలీసు అధికారి శనివారం తెలిపారు. గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతం లో శనివారం ఉదయం 8.30 గంటల మిగతా 2లో..

## భారాసకు మరో షాక్

- కాంగ్రెస్‌లోకి ఉప్పల శ్రీనివాస్ గుప్త..!?- ఆర్యవైశ్య కార్పొరేషన్ పట్ల హర్షం..
- సీఎంను కలిసి కృతజ్ఞతలు - త్వరలో 'హస్తం' తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం



**హైదరాబాద్, మార్చి 23 (ప్రజా మంటలు):** వరుస ఎదురుదెబ్బలు తింటున్న బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్..! తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మిగతా 3లో..

## నేను సామాన్యుల ముఖ్యమంత్రిని

- భారాస ప్రభుత్వ ముఖ్యమంత్రిలా కాదు - ఎక్స్(ట్విటర్)లో రేవంత్‌రెడ్డి పోస్టు



**హైదరాబాద్, మార్చి 23 (ప్రజా మంటలు):** గత భారాస ప్రభుత్వంలో ముఖ్యమంత్రి మాదిరి కాకుండా.. తాను సామాన్య జనానికి సైతం అందుబాటు లో ఉన్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్(ట్విటర్)లో పోస్టు చేశారు. శనివారం సాయంత్రం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శ కులను ఆయన నేరుగా కలుసుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి వచ్చిన వారి బాధలను నేరుగా వినడంతో పాటు సంబంధిత శాఖలకు సూచనలు కూడా చేశారు.కొన్ని సమస్యలను ఎన్నికల కోడ్ ముగియగానే పరిష్కరిస్తామని చెప్పినట్టు సమాచారం. రెవెన్యూ ఉద్యోగి దయాకర్ కలిసి తనకు 317 జీవో కారణంగా ఎదురవుతున్న ఇబ్బందు లను తెలియజేయగా.. లోక్‌సభ ఎన్నికల నియయామవళి ముగియగానే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా సీఎం తన ఎక్స్ ఖాతాలో...

'నేను?
చేరలేని దూరం కాదు?
దొరకనంత దుర్గం కాదు?
సామాన్యుడు మనిషిని నేను?
సకల జన హితుడను నేను'.. అని పోస్టు చేశారు

## ప్రజా నాడి




# పెట్టుబడిదారులకు అమ్ముడుపోయిన ప్రభుత్వాలు

### జాతీయ పార్టీలకు అందిన ఎన్నికల బాండ్లు (కోట్లలో)

| Party | 2016-17 | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | Total |
|---|---|---|---|---|---|---|---|
| BJP | 515.500 | 400.200 | 698.140 | 720.407 | 416.794 | 548.808 | 3,299.8500 |
| INC | 36.060 | 19.298 | 127.602 | 133.040 | 35.890 | 54.567 | 406.4570 |
| NCP | 6.100 | 1.637 | 11.345 | 57.086 | 18.150 | 15.280 | 109.5980 |
| CPI(M) | 3.560 | 0.872 | 1.187 | 6.917 | 9.815 | 6.811 | 29.1615 |
| AITC | 2.030 | 0.000 | 42.986 | 4.500 | 0.000 | 0.250 | 49.7660 |
| CPI | 0.003 | 0.003 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.0055 |
| BSP | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.000 | 0.0000 |
| TOTAL | 563.253 | 422.010 | 881.260 | 921.950 | 480.649 | 625.716 | 3,894.8380 |

- పెట్టుబడిదారులకు అమ్ముడుపోయిన ప్రభుత్వాలు
- ఎన్నికల బాండ్ల రూపంలో నల్లడబ్బు ప్రవాహం
- కంపనీ పుస్తకాలలో లేని డబ్బు ఎన్నికల బాండ్లలోకి ఎలా వచ్చింది ?
- ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న ఎన్నికల బాండ్లు
- వేలకోట్ల నిధులతో పార్టీలు చేసేది రాజకీయ వ్యాపారమా ?

ఎన్నికల బాండ్ల పై పూర్తి విశ్లేషణ




ఎన్నికల నిధుల రూపంలో వేళ కోట్లు దండుకొన్న బిజేపి, టి ఎం సి,, బి ఆర్ ఎస్, పార్టీలు రాజకీయాన్ని వ్యాపారంగా మార్చుకొన్నాయా అనే ప్రశ్నకు జవాబివ్వని నాయకులతీరును సామాన్య ప్రజలు శంకించడంలో తప్పులేదు. దేశభక్తి, నిజాయితీ, స్వచ్ఛత, పారదర్శకత అని చెప్పే నాయకులు తమకు వ్యాపార సంస్థలు ఇచ్చిన డబ్బు ఎలా వచ్చిందని ఒక్కసారైనాప్రా ప్రశ్నించు కొన్నారా? సమాజాన్ని భ్రష్టు పట్టించే సారా, మత్తు పదార్థాలను దొంగదారిలో అమ్ముకొనే సంస్థలనుండి, దేశ ద్రోహుల నుండి కూడా రాజకీయ పార్టీలకు నిధులు అంది ఉండవచ్చు. వీటి పూర్తి వివరాలు బయట పెట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకు రాజకీయపార్టీలు మౌనం వాహిస్తున్నాయనే సామాన్యుని ప్రశ్నకు జవాబేది?

## ఎన్నికల బాండ్ల రూపంలో నల్లడబ్బు ప్రవాహమా ?

లాభాలే లేని సంస్థలు వందల కోట్ల చందాలు ఎలా ఇచ్చాయి ?

లబ్ధి పొందిన సంస్థలకు ప్రభుత్వాలు చేకూర్చిన లబ్ధి ఏమిటో ప్రజలకు తెలియాలి

మిగతా 3లో.. (సిహెచ్. వి ప్రభాకర్ రావు)

మొదటి పేజీ తరువాయి

# విచారణకు సహకరించని ఎమ్మెల్సీ కవిత

**రౌస్ అవెన్యూ కోర్టుకు వివరించిన ఇడి**
**కవితకు మరో మూడ్రోజుల కస్టడీ పొడిగింపు**
**కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపర్చిన ఇడి**
**ఐదు రోజుల కస్టడీ కోరగా మూడ్రోజులకు అనుమతి**
**ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నామన్న అధికారులు**
**రక్తపోటు పెరిగిందని కోర్టుకు వివరించిన కవిత లాయర్లు**

ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని ఈడీ పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరపు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతకు ముందు మీడియాతో మాట్లాడిన కవిత ఈ కేసుల రాజకీయ కోణంలో కుట్ర కేసుగా అభివర్ణించారు. ప్రస్తుతం కవిత ఈడీ విచారణను ఎదుర్కుంటున్నారు. అయితే విచారణ సమయంలో కవిత తీవ్రమైన రక్తపోటును ఎదుర్కొం టున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పీఎంఎల్ఏ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మందులు వాడుతున్నప్పటికీ రక్తపోటు నియంత్రణలోకి రావడం లేదని, ఈడీ అధికారులు వైద్య పరీక్షల నివేదికలు అందించడం లేదని పిటిషన్‌లో తెలిపారు. వైద్య పరీక్షల నివేదికిచ్చేలా ఈడీకి ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానంలో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మెడికల్ రికార్డ్స్ రిపోర్ట్స్ అందించాలంటూ ఎమ్మెల్సీ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈనెల 15 నుంచి కవిత ఈడీ కస్టడీలో ఉన్నారు. కస్టడీలో తనకు నిర్వహించిన మెడికల్ రిపోర్ట్స్ అందించాలని పిటిషన్‌లో కోరారు. అరెస్ట్ అయిన 15వ తేదీ నుంచి హైపర్ టెన్షన్‌తో కవిత ఇబ్బంది పడుతున్నారు. 15న న్యాయమూర్తి ముందు హాజరుపరిచిన సమయంలోనే హైపర్ టెన్షన్ విషయాన్ని తన న్యాయవాదికి కవిత చెప్పారు. ఆ విషయాన్ని కవిత తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో కవిత తరపు న్యాయవాది లకు మెడికో లీగల్ రిపోర్ట్ అందించాలని ఈడీని న్యాయమూర్తి ఆదేశించారు. అయితే కోర్టు ఆదేశించిన తర్వాత కూడా కేవలం 15 ,16వ తేదీల మెడికల్ రిపోర్ట్ మాత్రమే అందించారని కవిత పిటిషన్‌లో వెల్లడించారు. తన తరపు న్యాయవాదులు కోరినప్పటికీ కస్టడీలోకి తీసుకున్నప్పటి నుంచి మెడికో లీగల్ రిపోర్ట్‌లు అందించలేదని తెలిపారు. 15, 16వ తేదీల్లో అందించిన మెడికల్ రిపోర్ట్స్‌లో రక్తపోటు 186/103 గా ఉందని, రక్తపోటు నియంత్రణ కోసం చిన్నపాటి ఇంజక్షన్ ఇచ్చినప్పటికీని రక్తపోటు 146/96 గా ఉందని ఎమ్మెల్సీ పిటిషన్‌లో పేర్కొన్నారు. హైపర్ టెన్షన్ తగ్గించేందుకు మెడిటేషన్ చేస్తున్నప్పటికీ తగిన ఫలితాలు కనిపించడం లేదని తెలిపారు. కస్టడీలో హైపర్ టెన్షన్ నియంత్రణలోకి రావడం లేదని.. 15వ తేదీ నుంచి అన్ని వైద్య పరీక్ష నివేదికను అందించాలని కవిత తన పిటిషన్ కోరారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత ఈడీ కస్టడీ విచారణ శనివారంతో ముగియ నుండగా ఇడి కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పెంచింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ కస్టడీ మరో మూడ్రోజులు పొడిగించడం జరిగింది. అరెస్ట్ తర్వాత ఏడు రోజులపాటు ఈడీ కస్టడీకి తీసుకున్న సంగతి తెలిసిందే. కస్టడీ ముగియడంతో ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ఈడీ అధికారులు హాజరు పరిచారు. విచారించాల్సింది ఇంకా చాలా ఉందని.. ఈ కస్టడీలో కవిత నుంచి ఎలాంటి సమాచారం రాలేదని కోర్టుకు తెలపడంతో మూడ్రో జులపాటు కస్టడీకి న్యాయస్థానం ఒప్పుకుంది. కాగా.. ఐదు రోజులు కస్టడీ కావాలని కోరగా కోర్టు మాత్రం మూడ్రోజులకే అనుమతిచ్చింది. ఇదే కేసులో ఢిల్లీ ముఖ్య మంత్రి కేజ్రీవాల్‌ను కూడా ఆరు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. దీని బట్టి చూస్తే కేజ్రీవాల్, కవితను కలిపి విచారించే అవకాశాలు ఉన్నట్లు సమా చారం. ఈ నెల 15న ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత శనివారం ఆమెకురు వారం రోజులపాటు రౌస్ అవెన్యూ కోర్టు కస్టడీ విధించిం ది. నేటితో కస్టడీ ముగియడంతో మధ్యాహ్నం 12.30 గంటలకు మళ్లీ కోర్టులో ప్రవేశపెట్టనుంది. కాగా, హైదరాబాద్‌లోని కవిత బంధువుల ఇండ్లపై ఈడీ అధికా రులు దాడులు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అదుపులో ఉన్న కవిత.. కోర్టుకు వెళ్లే ముందు మీడియాతో మాట్లాడారు. తనపై కావాలని తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఇది నకిలీ కేసు అని, పొలిటికల్ కుట్ర అని ఆరోపించారు. విచారణ సమయంలో అడిగిందే మళ్లీమళ్లీ అడుగుతున్నారని అన్నారు. ఈ కేసుపై చట్టపరంగా పోరాడుతామని అన్నారు. కవితను మరో ఐదు రోజుల పాటు ఈడీ కస్టడీకి ఇవ్వా లని ఈడీ కోరింది. మెడికల్ టెస్టుల నిర్వహిస్తున్నామని కోర్టుకు ఈడీ వివరించింది. ఈడీ కస్టడీలో ఉన్న కవితను చూసేందుకు ఆమె భర్త అనిల్, ఇద్దరు కుమారులు రౌస్ అవెన్యూ కోర్టుకు వచ్చారు. బీఆర్ఎస్ నేతలు కూడా కోర్టు వద్దకు వచ్చారు. ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, సురేష్ రెడ్డి, మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పలువురు జాగృతి, బీఆర్ఎస్ శ్రేణులు వచ్చారు.

# ప్రజాస్వామ్యాన్ని హత్యచేస్తున్నారు.. ప్రజలు చూస్తున్నారు




విస్మరించడమేనని విరుచుకుపడ్డారు. ఓ జాతీయ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చేందుకు ఆంక్షలు విధిస్తారా..? ఇదే అంశంపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘాన్ని సమయం కోరామని సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మద్యం విధానంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయినప్పటి నుంచి దేశ రాజధానిలో రాజకీయ వేడి రాజుకుంటోంది. తమ అధినేతను అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా.. పార్టీ ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం మూసి వేయించిందని ఆప్ నేతలు మండిపడుతున్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఓ జాతీయ పార్టీ కార్యకలాపాలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని ఆప్ మంత్రి ఆతిశీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రం అరాచకంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. కేంద్రం వ్యవహరిస్తున్న తీరు రాజ్యాంగం నిర్దేశించిన హద్దులు దాటి ప్రవర్తించడమేనని ఆతిశీ మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు అనుమతి కోరామని, నేరుగా వెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఐటీవోలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లేందుకు అన్ని మార్గాలను కేంద్ర ప్రభుత్వం మూసివేయించిందని మరో ఆప్ మంత్రి సౌరవ్ భరద్వాజ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సమయంలో ఇలా వ్యవహరించడం నిరంకుశత్వమేనని దుయ్యబట్టారు.

### ఈడీ కస్టడీ చట్టవిరుద్ధం

మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టు తలుపుతట్టారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేశారు. ఆయన్ని ఈడీ కస్టడీకి అప్పగించడం చట్టవిరుద్ధమని ఆయన తరఫు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. అత్యవసర పిటిషన్ కింద విచారణ చేపట్టి.. వెంటనే విడుదల చేయాలని న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. దీనిపై ఢిల్లీ హైకోర్టు విచారణ చేపట్టాల్సి ఉంది. ఢిల్లీలోని కేజ్రీవాల్ నివాసంలో ఆయన్ను గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం రౌస్ అవెన్యూ న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా 7 రోజుల ఈడీ కస్టడీకి అనుమతిచ్చింది. ఈ విచారణ సందర్భంగా మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారి కేజ్రీవాలేనని ఈడీ ఆరోపించింది. ఆయన కేబినెట్‌లోని మంత్రులు, ఆప్ నేతలు ఈ కుట్రలో భాగస్వాములని తెలిపింది. 10 రోజుల కస్టడీకి అనుమతివ్వాలని కోరింది. వాదనలు విన్న న్యాయస్థానం 7 రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. తిరిగి మార్చి 28న కోర్టు ఎదుట హాజరుపరచాలని ఆదేశించింది.

### పిటిషన్ అత్యవసర విచారణకు హైకోర్టు నో..!

మద్యం పాలసీ ఈడీ కస్టడీలో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును ఆయన సవాల్ చేశారు. పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరారు. అరెస్టు చట్ట విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. విచారణకు కోసం బుధవారం వరకు ఆగాలని సూచించింది. మద్యం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి ఈడీ అధికారులు అరెస్టు చేశారు. రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్‌కు మార్చి 28 వరకు ఆరు రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది. మద్యం పాలసీ స్కామ్‌లో కేజ్రీవాల్ ప్రధాన సూత్రధారి అని ఈడీ కోర్టులో ఆరోపించింది. మద్యం పాలసీ రూపకల్పనలో ప్రత్యక్షంగా పాలు పంచుకున్నారని.. కేజ్రీవాల్ కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించారని.. ఈ డబ్బును గోవా ఎన్నికల్లో ఉపయోగించారని ఈడీ కోర్టుకు తెలిపింది. హోలీ పండుగ నేపథ్యంలో ఈ నెల 26 వరకు కోర్టుకు సెలవులు ఉండనున్నాయి. ఈ క్రమంలో బుధవారం పిటిషన్‌ను విచారించే అవకాశం ఉన్నది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

ప్రాంతంలో వివిధ భద్రతా బలగాలకు చెందిన సిబ్బంది నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఉండగా కాల్పులు జరిగి నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. మావోయిస్టుల కంచుకోటగా భావించే బీజాపూర్, దంతేవాడ, సుక్మా జిల్లాల ట్రై జంక్షన్‌లో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , 'బస్తర్ ఫైటర్స్', సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, దాని ఎలైట్ యూనిట్ కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్) మరియు మూడు జిల్లాల నుంచి ఒక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కి చెందిన సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రాజధాని రాయ్‌పూర్‌కు 450 కిలోమీటర్ల దూరంలోని పిడియా గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టినప్పుడు నక్సలైట్లు కాల్పులు జరిపారని, దీంతో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయని ఆయన చెప్పారు. కాల్పుల అనంతరం, ఇద్దరు నక్సలైట్ల మృతదేహాలతో పాటు ఆయుధాలు కూడా అక్కడి నుంచి స్వాధీనం చేసుకున్నామని అధికారి తెలిపారు. ఇద్దరు మావోయిస్టులు ఎవరనేది ఇంకా నిర్ధారణ కాలేదని, ఆ ప్రాంతంలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని ఐజీ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి అదే ఆపరేషన్‌లో భాగంగా దంతెవాడ-సుక్మా సరిహద్దులో మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) పేలడంతో బస్తర్ ఫైటర్స్‌కు చెందిన ఇద్దరు జవాన్లు గాయపడ్డారని ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. సుక్మా జిల్లాలోని జాగర్‌గుండ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొడితుమ్నార్ గ్రామ సమీపంలోని అటవీప్రాంతంలో అంతర్ జిల్లా సరిహద్దులో ఉన్న అటవీప్రాంతాన్ని చుట్టుముట్టినప్పుడు పేలుడు సంభవిం చిందని ఆయన చెప్పారు. గాయపడిన జవాన్లను బస్తర్ ఫైటర్స్-దంతెవాడకు చెందిన కానిస్టేబుళ్లు వికాస్ కుమార్ కర్మ, రాకేష్ కుమార్ మార్కంగా గుర్తించారు. తదుపరి చికిత్స కోసం రాయ్‌పూర్‌కు విమానంలో తరలించే ముందు ఇద్దరినీ స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. గాయపడిన జవాన్లు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని తెలిపారు.

## మరో ముగ్గురు అభ్యర్థులున ప్రకటించిన కెసిఆర్

హైదరాబాద్ మినహా అన్ని లోక్‌సభ స్థానాలకు భారాస అభ్యర్థులను ప్రకటించింది. అంతకుముందు సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత పద్మారావు గౌడ్‌ను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఆయన పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయం మేరకు సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావు పేరును ఖరారు చేశారు. ఇప్పటి వరకు 14 స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థు లను ప్రకటించింది. భువనగిరి, నల్గొండ, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది. మొన్నటి ఎన్నికల్లో పద్మారావు గౌడ్ ఎమ్మెల్యేగా గెలిచారు. గతంలో డిప్యూటి స్పీకర్‌గా కూడ ఆపనిచేశారు. వివాద రహితుడిగా పేరుంది. తలసాని కుటుంబం నుంచి ఎవరు కూడా ముందుకు రాకపోవడంతో పద్మారావు ను ఎంపిక చేయాల్సి వచ్చింది. ఇకపోతే ఇప్పటికే నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్ నుంచి వెంకట్రా మిరెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆది లాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నారు. పలువు రు ఎంపిలు ఇప్పటికే పార్టీలు మారారు. దీంతో బిఆర్ఎస్ నుంచి పోటీ చేయడానికి ఎవరు కూడా ముందుకు రాలేదు.

# మాస్కోలో ఉగ్రదాడి

**కాన్సర్ట్ హాలులో ఐదుగురు ముష్కరుల కాల్పులు**
**ఆర్మీ యూనిఫాంలో ప్రవేశించిన ముష్కరులు**
**140 మంది మృతి.. 100 మందికి పైగా గాయాలు**
**ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్**
**నేడు జాతీయ సంతాప దినంగా ప్రకటన**

**మాస్కో,మార్చి23 (ప్రజా మంటలు):** రష్యా రాజధాని మాస్కోలోని రాక్ కాన్సర్ట్ మాల్‌లో ఉగ్రదాడి జరిగింది. నిన్న కొందరు ముష్కరులు ఈ మాల్‌లో కాల్పులు జరిపారు. ఇందులో 140 మందికి పైగా మరణించారు. చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. రష్యా ప్రభుత్వం దీనిని ఉగ్రవాద దాడిగా పేర్కొంది. రష్యా మానవ హక్కుల కమిషన్‌తో పాటు పలు దేశాలు కూడా ఈ దాడిని ఖండించాయి. అయితే ఇలాంటి దాడితో రష్యా వణికిపోవడం ఇదే తొలిసారి కాదు. రష్యాలోని మాస్కో గత 25 ఏళ్లలో ఇలాంటి అనేక దాడులను ఎదుర్కొంది. ఇందులో వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులను వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన వారు ఆర్మీ యూనిఫాంలో వచ్చారు. దాడి చేసిన వ్యక్తులు క్రోకస్ సిటీ హాల్‌పై కూడా గ్రెనేడ్ విసిరారు. దీంతో మాల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. వందలాది మంది ఇప్పటికీ మాల్‌లో చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. రెస్క్యూ ఆపరేషన్ పనులు ప్రారంభమయ్యాయి. రష్యన్ రెస్క్యూ సర్వీస్ క్రోకస్ సిటీ హాల్ కచేరీ వేదిక బేస్మెంట్ నుండి సుమారు 100 మందిని ఖాళీ చేయించింది. కచేరీ హాలులో రెండో పేలుడు కూడా సంభవించినందున ఈ దాడిలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఉగ్రదాడి తర్వాత రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ (ఎఫ్ఎస్‌బి) రంగంలోకి దిగింది. ఈ దాడికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు %ఖీూదీ% తెలిపింది. రష్యా అంబుడ్స్‌మెన్ టాట్యానా మోస్కల్కోవా ఈ ఘటనను ఉగ్రవాద దాడిగా అభివర్ణించారు. ఆర్మీ యూనిఫాంలో పలువురు ముష్కరులు మాస్కోలోని పెద్ద కచేరీ హాలులోకి ప్రవేశించి, గుంపుపైకి విచక్షణారహితంగా కాల్పులు ప్రారంభించారని రష్యా మీడియా నివేదికలు పేర్కొన్నాయి. దాడి చేసినవారు పేలుడు పదార్థాలను కూడా ఉపయోగించారు. దీనివల్ల క్రోకస్ సిటీ హాల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మాస్కోపై దాడికి సంబంధించి రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ నుండి ఒక ప్రకటన వచ్చింది. ఈ దాడిని విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ దాడికి సంబంధించి ప్రపంచం నలుమూలల నుంచి ప్రకటనలు వస్తున్నాయని చెప్పారు. ఈ ఉగ్రదాడిని అందరూ ఖండించారు. ప్రస్తుతం రష్యా అధికారుల ప్రాధాన్యత ప్రజల ప్రాణాలను కాపాడడమే. ఈ దాడికి ఇంతవరకు ఎవరూ బాధ్యత వహించలేదు. రష్యా ఉన్నత స్థాయి వర్గాల సమాచారం ప్రకారం, రష్యా భద్రతా సంస్థలు ఈ దాడిని ఉగ్రవాద దాడిగా పరిగణిస్తున్నాయి. రష్యా భద్రతా సంస్థలు %జు×ూ%పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. సీఐఏ ఉగ్రవాదులకు సహాయం చేస్తోందని ఏజెన్సీలు ఆరోపిస్తున్నాయి. ఈ దాడిలో ఉక్రెయిన్ ప్రమేయం ఉన్నట్లు ఎటువంటి సూచన లేదని అమెరికా పేర్కొంది. షాపింగ్ సెంటర్ క్రోకస్ సిటీలో ఈరోజు ఘోర విషాదం చోటుచేసుకుందని మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. బాధితులకు ప్రియమైన వారి కోసం నేను చింతిస్తున్నాను. క్షతగాత్రులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామన్నారు. పోలీసులు, ఇతర అత్యవసర సేవలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. మాస్కోలోని ఓ షాపింగ్ మాల్‌పై జరిగిన ఉగ్రదాడి నుంచి అమెరికా తప్పుకుంది. అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికపై వైట్‌హౌస్ ప్రతినిధి జాన్ కిర్బీని ప్రశ్నించగా.. ఈ దాడితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. మాస్కోపై 48 గంటల్లో పెద్ద దాడి జరగబోతోందని దాదాపు 15 రోజుల క్రితం అమెరికా రష్యాను హెచ్చరించింది. కానీ ఆ సమయంలో దాడి జరగలేదు, కానీ 15 రోజుల తరువాత మాస్కోలో జరిగిన ఈ దాడిని అమెరికా యొక్క ఆ ప్రకటనకు లింక్ చేసి ప్రజలు గుర్తుంచుకుంటున్నారు. ఈ దాడితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఇది హింసాత్మక కాల్పుల ఘటన అని జాన్ కిర్బీ అన్నారు. దాని గురించి పెద్దగా సమాచారం లేదు. మరింత సమాచారాన్ని సేకరించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. కానీ దాడికి సంబంధించిన చిత్రాలు చాలా భయానకంగా.. చూడటం కష్టంగా ఉన్నాయి. ఈ దాడిలో బాధితులకు మా సానుభూతి ప్రకటిస్తున్నామన్నారు. మాస్కోలోని అమెరికన్లందరికీ భారీ సమావేశాలు, కాన్సర్ట్ లు, షాపింగ్ మాల్‌లను నివారించాలని మా ఎంబసీ నోటీసు జారీ చేసిందని వైట్ హౌస్ ప్రతినిధి తెలిపారు. ఉన్న చోటే బయటకు రాకుండా ఉండాలని సూచించారు. మాస్కోపై 48 గంటల్లో పెద్ద దాడి జరగబోతోందని దాదాపు 15 రోజుల క్రితం అమెరికా రష్యాను హెచ్చరించింది. కానీ ఆ సమయంలో దాడి జరగలేదు, కానీ 15 రోజుల తరువాత మాస్కోలో జరిగిన ఈ దాడిని అమెరికా ఆ ప్రకటనకు లింక్ చేసి ప్రజలు గుర్తుంచుకుంటున్నారు. మాస్కోను టార్గెట్ చేసేందుకు కొన్ని తీవ్రవాద సంస్థలు సిద్ధమవుతున్నాయని అమెరికా పేర్కొంది. అమెరికన్ ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్ ప్రకారం.. మాస్కోలో రద్దీగా ఉండే ప్రదేశాలు, పెద్ద కాన్సర్ట్ లపై దాడులు జరగవచ్చు. ఆ సమయంలో రష్యాలో ఉన్న తమ పౌరులు జాగ్రత్తగా ఉండాలని, రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లవద్దని అమెరికా సూచించింది. రష్యాలో జరగనున్న అధ్యక్ష ఎన్నికలకు వారం రోజుల ముందు అమెరికా ఈ హెచ్చరిక చేసింది. ఈ దాడిలో 60 మందికి పైగా మరణించారని, 140 మందికి పైగా గాయపడ్డారు. దాదాపు 100 మందిని హాలు నుంచి బయటకు తీసుకొచ్చారు. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆర్మీ దుస్తులు ధరించిన ఐదుగురు ముష్కరులు హాలులో కాల్పులు జరిపారు. దాడి చేసినవారు గ్రెనేడ్‌ను కూడా విసిరారు. దీని వల్ల క్రోకస్ సిటీ హాల్ షాపింగ్ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ దాడికి ఇప్పటి వరకు ఏ సంస్థ బాధ్యత వహించలేదు. రష్యా భద్రతా సంస్థలు CIA అనుమానిస్తున్నాయి. అయితే ఇలాంటి దాడితో రష్యా వణికిపోవడం ఇదే తొలిసారి కాదు. రష్యాలోని మాస్కో గత 25 ఏళ్లలో ఇలాంటి అనేక దాడులను ఎదుర్కొంది. ఇందులో వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. జనవరి 13, 1999 తెల్లవారుజామున ఆగ్నేయ మాస్కోలోని ఎనిమిది అంతస్తుల అపార్ట్మెంట్ భవనంలో బాంబు పేలింది. ఇందులో 118 మంది చనిపోయారు. మాస్కో , దక్షిణ రష్యాలో రెండు వారాల్లో మొత్తం 293 మందిని చంపిన అపార్ట్‌మెంట్ భవనాలపై జరిగిన ఐదు దాడులలో ఈ దాడి ఒకటి. ప్రధానంగా ముస్లింలు అధికంగా ఉన్న ఉత్తర కాకసస్ రిపబ్లిక్ ఆఫ్ చెచ్న్యా నుండి వేర్పాటువాద 'ఉగ్రవాదుల'పై మాస్కో దాడులకు పాల్పడింది. అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చెచ్న్యాలో వేర్పాటువాద తిరుగుబాటును అణిచివేసేందుకు కౌంటర్-ఆపరేషన్ ప్రారంభించడం సముచితమని భావించారు. దీని కోసం అనేక దాడులు కూడా చేశారు. అక్టోబరు 23, 2002న, 21 మంది పురుషులు, 19 మంది మహిళా చెచెన్ తిరుగుబాటుదారుల బృందం ఒక సంగీత కచేరీ సందర్భంగా మాస్కోలోని డుబ్రోవ్కా థియేటర్‌పై దాడి చేసింది. థియేటర్లో 800 మందికి పైగా బందీలుగా ఉన్నారు. భద్రతా దళాలతో వారి ప్రతిష్టంభన రెండు పగళ్లు, మూడు రాత్రులు కొనసాగింది. దాడి చేసిన వారిని నియంత్రించేందుకు భద్రతా బలగాలు థియేటర్‌లోకి గ్యాస్‌ను ప్రయోగించడం ప్రారంభించడంతో అది ముగిసింది. మొత్తం 130 మంది బందీలు చనిపోయారు. గ్యాస్ కారణంగా ఊపిరాడక ఎక్కువ మంది మృతి చెందినట్లు చెబుతున్నారు. జూలై 5, 2003న, మాస్కో సమీపంలోని తుషినో ఎయిర్‌ఫీల్డ్‌లో రాక్ సంగీత కచేరీ సందర్భంగా ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లు తమను తాము పేల్చేసుకున్నారు. ఈ ఘటనలో 15 మంది మృతి చెందగా, 50 మంది గాయపడ్డారు. ఈ మహిళలను చెచెన్ వేర్పాటువాదులుగా రష్యా గుర్తించింది. రష్యాలోని కొన్ని అగ్రశ్రేణి బ్యాండ్‌లను వినడానికి దాదాపు 20,000 మంది ప్రజలు ఈ కచేరీకి వచ్చారు. ఫిబ్రవరి 6, 2004న, ఒక చెచెన్ బృందం తెల్లవారుజామున నిండిపోయిన మాస్కో మెట్రోలో బాంబును పేల్చింది. 41 మంది మరణించారు. మార్చి 29, 2010న, మాస్కో మెట్రోలో మరో ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లు తమను తాము పేల్చేసుకున్నారు. ఈ దాడుల్లో 40 మంది చనిపోయారు. దాడి చేసిన వ్యక్తులు ఎఫ్ఎస్‌బి ఇంటెలిజెన్స్ సర్వీసెస్ ప్రధాన కార్యాలయం పక్కన ఉన్న లుబియాంకా స్టేషన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. దాడి చేసిన ఇద్దరూ డాగేస్తాన్‌లోని అస్థిర నార్త్ కాకసస్ ప్రాంతానికి చెందినవారు. జనవరి 24, 2011 న, మాస్కో డొమోడెడోవో అంతర్జాతీయ విమానాశ్రయం అరైవింగ్ హాలు పై ఆత్మాహుతి బాంబర్ దాడి చేసి 37 మందిని చంపారు. ఈ దాడికి బాధ్యులమని కాకసస్ ఎమిరేట్ గ్రూప్ ప్రకటించింది. కాగా శుక్రవారం రష్యాలో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి అనేక సిద్ధాంతాలు వెలువడ్డాయి. ఇందులో మొదటి సిద్ధాంతం ఏమిటంటే.. అమెరికా, నాటో రష్యాపై ఈ దాడి చేశాయి. తద్వారా రష్యా కోపం తెచ్చుకుంటుంది. దీంతో మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమవుతుంది. దాడి తరువాత మూడవ ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించడానికి ఇది మొదటి మెట్టు కావచ్చని స్పష్టంగా సూచిస్తోంది. దీని కారణంగా రష్యా ఆగ్రహం చెందుతుంది. ఆలోచన లేకుండా కొన్ని చర్యలు తీసుకుంటుందనేది దాని అభిప్రాయం కావొచ్చు. ఈ దాడికి సంబంధించిన రెండవ సిద్ధాంతం ప్రకారం, రష్యా యుద్ధంలో ముందుకు సాగడానికి పెద్ద కారణం లభించేలా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ దాడికి పాల్పడ్డారని చెబుతున్నారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్ మళ్లీ రష్యాకు నాయకత్వం వహించారు. మాస్కో సమీపంలోని కాన్సర్ట్ హాల్‌పై ఉగ్రవాదుల దాడిలో మూడవ సిద్ధాంతం ఉద్భవించింది. ఈ దాడిలో అమెరికన్ డీప్ స్టేట్ హస్తం ఉండవచ్చు. తద్వారా రష్యా, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమవుతుంది. తద్వారా ఆయుధాలు విక్రయించే కంపెనీలు లాభాలు పొందుతాయి. ఈ సిద్ధాంతం ప్రకారం, అమెరికా డీప్ స్టేట్ గణనీయంగా ప్రయోజనం పొందవచ్చు. మాస్కోలో జరిగిన ఈ దాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండించారు. ఈ దాడిని సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించగా, గల్ఫ్ దేశాల సెక్రటరీ జనరల్ కూడా దాడి బాధితులకు సంతాపం తెలిపారు. ఈ ఉగ్రదాడిపై ఇటలీ ప్రధాని కూడా తీవ్రంగా స్పందించారు. మాస్కోలో అమాయక పౌరుల ఊచకోత సంఘటన ఆమోదయోగ్యం కాదని మెలోని అన్నారు. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ దాడిని తీవ్రంగా ఖండించారు. మాస్కోలో జరిగిన ఉగ్రదాడిని రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్రంగా ఖండించారు. కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడిలో 150 మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనను ఆయన అనాగరిక ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. మృతులకు సంతాపంగా ఆదివారం దేశమంతా జాతీయ సంతాప దినంగా పాటించాల్సిందిగా ప్రజలకు పుతిన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడిలో పాల్గొన్న వారందరికీ శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఇదిలా ఉంటే ఈ దాడికి తామే బాధ్యులమని ఇస్లామిక్ స్టేట్ ఇప్పటికే ప్రకటించింది. ఇక పుతిన్ తన ప్రసంగంలో ప్రాణాలను కాపాడటానికి అవిశ్రాంతంగా పనిచేసిన అంబులెన్స్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ముష్కరుల దాడిలో 150 మంది చనిపోయినట్లుగా రష్యా ప్రకటించింది. ఇక ఈ దాడిలో పాల్గొన్న మొత్తం 11 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వీరిలో నలుగురు దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు వెల్లడించారు. బ్రయాన్స్క్ ప్రాంతంలో కారు ఛేజ్ చేసి వారిని పట్టుకున్నట్లు సమాచారం.

# అరెస్టు ఆశ్చర్యపర్చలేదు

జైలే లేదు. త్వరలో వచ్చి, మీకిచ్చిన హామీలను నెరవేర్చుతాను" అని ఆయన మాటలను సునీత వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్టును సునీత ఖండించారు. అధికార వ్యామోహంతో, నియంతృత్వంతో ప్రతి ఒక్కరినీ అణచివేయాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆమె ధ్వజమెత్తారు. 'ఎక్కడున్నా ఆయన జీవితం దేశానికే అంకితం. ప్రజలే అంతిమ నిర్ణేతలు. వారికి అన్ని విషయాలు తెలుసు. జైహింద్' అని పోస్టు పెట్టారు. ప్రస్తుతం జైల్లో ఉన్నా కేజ్రీవాల ముఖ్యమంత్రి బాధ్యతలను కొనసాగిస్తారని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. ఒకవేళ.. ఆయన సీఎం పదవికి రాజీనామా చేయాల్సి వస్తే.. ఆ స్థానం భర్తీ చేసేందుకు పార్టీ నుంచి విద్యా శాఖ మంత్రి ఆతిశీ, వైద్య శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ పేర్లు తెరపైకి రావచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వీరితో పాటు సునీత పేరు కూడా రేసులో నిలిచే అవకాశం ఉంది. ఆమె రెవెన్యూ సర్వీస్ మాజీ అధికారిణి. ప్రస్తుత వీడియో సందేశం తర్వాత తదుపరి సీఎం ఆమే అంటూ ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

దురుసుగా ప్రవర్తించిన పోలీస్ అధికారి

ఢిల్లీ పోలీసు అధికారి ఒకరు తనతో దురుసుగా ప్రవర్తించారని ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. గతంలో తమనేత మనీశ్ సిసోదియాను బలవంతంగా లాక్కెళ్లింది కూడా ఆయనేనని వెల్లడించారు. రౌజ్ అవెన్యూ కోర్టులో సమర్పించిన అప్లికేషన్‌లో ఈ విషయాన్ని పేర్కొన్నారు. తన భద్రతా వలయంలోని సిబ్బంది నుంచి ఆయన్ను తొలగించాలని కోరారు. అయితే ఈడీ సిబ్బంది తనతో మర్యాదగానే ప్రవర్తించారని వెల్లడించారు. ఈడీ వేసిన రిమాండ్ పిటిషన్ విచారణలో భాగంగా శుక్రవారం కేజీవ్రాల్‌ను రౌజ్‌అవెన్యూ కోర్టుకు తీసుకువచ్చారు. ఆ సమయంలో అసిస్టెంట్ కమిషనర్ ఏకే సింగ్ తనతో దురుసుగా ప్రవర్తించారని సీఎం వెల్లడించారు. గతంలోనూ ఆ అధికారిపై ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. అప్పట్లో వాదనల అనంతరం కోర్టు గది నుంచి సిసోదియాను బయటకు తీసుకువస్తుండగా.. మీడియా ఆయన్ను చుట్టుముట్టింది. అప్పుడు సింగ్ విలేకర్ల ఫోన్లను తోసేశారు. 'రౌస్ అవెన్యూ కోర్టులో సిసోదియాతో ఓ పోలీసు దురుసుగా ప్రవర్తించారు. ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలి' అని దిల్లీ మంత్రి అతిషి డిమాండ్ చేశారు. ఆ దృశ్యాలపై కేజీవ్రాల్ (ఒసలతినిట ఐఃతీసతిలిజీ) స్పందిస్తూ.. 'మనీశ్‌జీతో ఇలా దురుసుగా ప్రవర్తించే అధికారం పోలీసులకు ఉందా? లేదంటే ఇలా చేయమని పోలీసులను ఎవరైనా ఆదేశిస్తున్నారా?' అంటూ కేంద్రంపై పరోక్షంగా మండిపడిన సంగతి తెలిసిందే. కేజీవ్రాల్ అరెస్టు వేళ.. ఆప్ ఎమ్మెల్యే గులాబ్ సింగ్‌కు చెందిన ప్రాంగణాల్లో ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీనిపై దిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. ప్రతిపక్ష నేతలందరినీ జైల్లో పెట్టడంలో భాజపా బిజీగా ఉందని ఈ దేశంతో పాటు ప్రపంచంలో ఉన్న ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. ఇదిలా ఉంటే.. మద్యం కుంభకోణం కేసులో కేజీవ్రాల్‌ను ప్రత్యేక న్యాయస్థానం ఏడు రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది. దిల్లీ సీఎం అరెస్టు రాజకీయ కుట్రేనని ప్రతిపక్ష పార్టీలు ధ్వజమెత్తాయి.

# జైల్లోనే కేజ్రీవాల్‌కు కార్యాలయం..

## - కోర్టు అనుమతి కోరుతాం: మాన్

మాట్లాడారు. కేజ్రీవాల్ జైలు నుంచి పరిపాలిస్తారని, జైల్లో కార్యాలయం ఏర్పాటుకు కోర్టు నుంచి అనుమతి తీసుకుంటామని చెప్పారు."జైలు నుంచి పరిపాలన చేయకూడదని ఎక్కడా చెప్పలేదు. జైలు కెళ్లినంత మాత్రాన నేరస్థుడు కాదని చట్టం చెబుతోంది. కాబట్టి ప్రభుత్వాన్ని నడిపేందుకు జైల్లోనే కార్యాలయం ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు, హైకోర్టు నుంచి అనుమతి తీసుకుంటాం" అని భగవంత్ మాన్ చెప్పారు. ఆమ్‌ఆద్మీ పార్టీలో కేజ్రీవాల్ స్థానాన్ని ఏ ఒక్కరూ భర్తీ చేయలేరని పేర్కొన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఆప్‌ను ఆయనే స్థాపించారని మాన్ అన్నారు.మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ సీఎంగా కొనసాగవచ్చని న్యాయ నిపుణులు చెబుతున్నారు. సీఎంగా అరెస్టయిన వ్యక్తి ఆ పదవిలో కొనసాగడంపై చట్టంలో ఎలాంటి నిషేధమూ లేదని ఓ సీనియర్ న్యాయవాది తెలిపారు. సాంకేతికంగా జైలు నుంచి పరిపాలించడం సాధ్యమేనని పేర్కొన్నారు. అయితే, చట్టపరంగా ఎలాంటి నిషేధం లేకున్నా పరిపాలనా పరంగా కొనసాగడం అసాధ్యమేనని మరో న్యాయవాది చెప్పారు.

## అవినీతికి ఎదురేగి..
## అందులోనే మునిగిపోయి..

మద్యం పాలసీకి సంబంధించిన కేసులో కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం బాధగా ఉంది. ఒకప్పుడు అవినీతిపై పోరాటంలో నా సహచరుడు.. ఇప్పుడు అవినీతి కేసులోనే అరెస్టు కావడం విడ్డూరంగా ఉంది. 'జన్‌లోక్‌పాల్' రాజకీయ ప్రత్యామ్నాయం విఫలం కావడం దురదృష్టకరం. రాజకీయ ఆకాంక్షల వల్లే అవినీతి వ్యతిరేక ఉద్యమం నాశనమైంది" అని కేజ్రీవాల్‌ను ఉద్దేశించి అన్నా హజారే తీవ్ర విమర్శలు చేశారు. కేజ్రీవాల్ 'స్వరాజ్' పుస్తకంలో మద్యం పాలసీకి సంబంధించిన అంశాలపై 2022లో రాసిన లేఖలోనే తాను హెచ్చరించినట్లు గుర్తు చేశారు. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు శుక్రవారం ఏడు రోజుల పాటు ఈడీ కస్టడీ విధించిన విషయం తెలిసిందే. సీఎంగా చేసిన పనులకే ఆయన అరెస్టు అయ్యారని అన్నాహజారే శుక్రవారం స్పందించారు. మద్యం అంశానికి దూరంగా ఉండాలని గతంలో పలుమార్లు హెచ్చరించానని.. కానీ, మరింత సంపాదించాలన్న ఉద్దేశంతో ఆయన ఏకంగా ప్రత్యేక విధానాన్నే తీసుకొచ్చారన్నారు.

# గొర్రెల పంపిణీ స్కీమ్ స్కామ్



## అధికారుల విచారణలో పలు వివరాల వెల్లడి

హైదరాబాద్, మార్చి 23 (ప్రజా మంటలు):

గొర్రెల పంపిణీ స్కీమ్ స్కామ్ కేసులో జాయింట్ డైరెక్టర్ అంజిలప్ప , అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్యలను అవినీతి నిరోధక శాఖ అధికారులు మొదటి రోజు కస్టడీలో విచారించారు. ఉదయం 11 గంటల నుంచి బంజారాహిల్స్ ఏసీబీ కార్యాలయంలో ఈ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా.. అంజిలప్పకు, కాంట్రాక్టర్ మోయిదుద్దీన్‌కి గల సంబంధాలపై ఆరా తీశారు. వీళ్లిద్దరు కలిసి ఏకంగా రూ.2.10 కోట్ల నిధులను కొట్టేశారని ఏసీబీ గుర్తించింది. గొర్రెల పంపిణీ స్కీమ్‌లో విడుదలైన నిధులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే సమయంలో.. అంజిలప్ప ఆస్తులపై కూడా విచారిస్తున్నారు. మొత్తం ఐదు రోజుల పాటు అంజిలప్పను ఏబీబీ విచారించనుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కస్టడీ విచారణకు కోర్టు అనుమతి ఇచ్చింది. సాయంత్రం 6 గంటలకు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించాలని న్యాయస్థానం ఆదేశించింది.

## భారాసకు మరో షాక్

ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే చొరవ చూపిందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా నిరుపేద కుటుంబాలకు తోడ్పాటు అందుతుందని తెలిపారు. అయితే, వైశ్యుల్లో కీలక నేతగా ఉన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త, సీఎం రేవంత్‌ను కలవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. త్వరలోనే తన అనుచరులు, అభిమానులతో కలిసి 'హస్తం' తీర్థం పుచ్చుకోనున్నట్టు చర్చ మొదలైంది. ఈ మేరకు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసు కున్నట్టు సమాచారం. సామాజిక సేవా కార్యక్రమాలతో వైశ్యులతో పాటు అన్నివర్గాల మన్ననలు పొందిన శ్రీనివాస్ గుప్త పార్టీ మారడం బీఆర్ఎస్‌కు నష్టం చేకూర్చనుందని విశ్లేషకుల అభిప్రాయం.

# భారీ ప్రచారానికి కాంగ్రెస్ నిర్ణయం

## అచ్చొచ్చిన తుక్కుగూడలో బహిరంగ సభ

## ఇక్కడే కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

హైదరాబాద్, మార్చ్ 23 (ప్రజామంటలు):

లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. తెలంగాణ నుంచే దేశ వ్యాప్తంగా ప్రచారం ప్రారంభించనుంది. ఏప్రిల్ మొదటి వారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రచార సభకు రానున్నారు. ఈ సందర్భంగా తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. సార్వత్రిక సమరంలో గెలుపే లక్ష్యంగా ఆరోజు మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత కాంగ్రెస్ ఏర్పాటు చేస్తున్న మొదటి సభ ఇదే కావడంతో ఆ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సభ సక్సెస్ చేయడానికి నేతలు కష్టపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రులు తుక్కుగూడ మైదానాన్ని సందర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా తుక్కుగూడలో సోనియా తదితరులతో భారీ బహిరంగ సభ నిర్వహించి ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. ఈ క్రమంలో అదే సెంటిమెంటుతో తెలంగాణ కాంగ్రెస్ ఏప్రిల్ మొదటి వారంలో తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు పలువురు ఏఐసీసీ ముఖ్యనాయకులు హాజరవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల ఏఐసీసీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను తెలుగులో ఇక్కడ మల్లికార్జున ఖర్గే విడుదల చేస్తారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఏర్పాటు చేస్తున్న ఈ సభ నుంచే ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టనున్నట్టు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇతర ముఖ్య నాయకులు కలిసి నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

# బిజెపి తీరుపై మండిపడ్డ ఆప్

## తమ కార్యాలయానికి తాళం వేయడంపై ఆగ్రహం

న్యూఢిల్లీ, మార్చ్ 23 (ప్రజామంటలు):

మద్యం విధానంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ అరెస్టయినప్పటి నుంచి దేశ రాజధానిలో రాజకీయ వేడి రాజుకుంటోంది. తమ అధినేతను అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా.. పార్టీ ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం మూసి వేయించిందని ఆప్ నేతలు మండిపడుతున్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఓ జాతీయ పార్టీ కార్యకలాపాలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని ఆప్ మంత్రి ఆతిశీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రం అరాచకంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. కేంద్రం వ్యవహరిస్తున్న తీరు రాజ్యాంగం నిర్దేశించిన హద్దులు దాటి ప్రవర్తించడమేనని ఆతిశీ మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు అనుమతి కోరామని, నేరుగా వెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఐటీవోలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లేందుకు అన్ని మార్గాలను కేంద్ర ప్రభుత్వం మూసివేయించిందని మరో ఆప్ మంత్రి సౌరవ్ భరద్వాజ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సమయంలో ఇలా వ్యవహరించడం నిరంకుశత్వమేనని దుయ్యబట్టారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని ఐటీఓ సమీపంలోని ఆప్ కేంద్ర కార్యాలయాన్ని అధికారులు శుక్రవారం మూసివేశారు. ఇక్కడికి సమీపంలోనే భాజపా కార్యాలయం ఉంది. కేజీవ్రాల్ అరెస్టుపై నిరసన తెలిపేందుకు ఆప్ నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలోనే అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. మరోవైపు కేజీవ్రాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు ఈనెల 28 వరకు ఈడీ కస్టడీకి అనుమతిచ్చిన సంగతి తెలిసిందే.



# ధరూరు, హస్నాబాద్, చల్ గల్ గ్రామాలకు విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్ మార్చ్ 23 (ప్రజామంటలు):

ఆదివారం ధరూర్ గ్రామంలో 11 కేవీ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు కోసం ఉదయం 08.30 గంటల నుండి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. అలాగే హస్నాబాద్ – చెల్ గల్ గ్రామాల మధ్య రహదారి విస్తరణ పనుల నిమిత్తం విద్యుత్ లైన్ పక్కకి జరుపుట కోసం ఇండస్ట్రియల్ ఫీడర్ లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున వినియోగదారులు సహకరించగలరని దొంతి శ్రీధర్, ఏఈ ఆపరేషన్ చలిగల్ ప్రకటనలో తెలిపారు.

# మైనర్ బాలికల పై అత్యాచారం కేసులలో (మూడు) నిందితునికి ప్రతి కేసులో 20 సంవత్సరముల కఠిన కారాగార జైలు శిక్ష

## ప్రతి కేసులో రూ 5000 జరిమాన

## ముగ్గురు బాధిత బాలికలకు ఒక్కొక్కరికి రూ. 3 లక్షల పరిహారం

గొల్లపల్లి మార్చ్ 23 (ప్రజామంటలు):

గొల్లపల్లి మండలం దట్నూరు కు చెందిన కొడిమ్యాల హరికృష్ణ అలియాస్ హరీష్ గ్రామంలో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తుంటాడు. నిత్యవసర సరుకులు కొరకు దుకాణానికి ఒంటరిగా వచ్చే బాలికలను టార్గెట్ గా చేస్తాడు. బాలికలకు తన సెల్ ఫోన్ ఇచ్చి గేమ్స్ ఆడుకోమని చెప్పి మెల్లగా దగ్గరికి వచ్చి సెల్ఫోన్లో బూతు వీడియోలు బొమ్మలను బాలికలకు చూపెడుతూ వారిపై లైంగిక దాడి చేసేవాడు. లికలను బెదిరించి బైక్ పై ఎక్కించుకొని బహిరంగ ప్రదేశాలకు తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడేవాడు. దీని గురించి ఇంట్లో చెబితే పోలీసులు వస్తారు. మీ పరువు పోతుందని బాలికలను భయభ్రాంతులకు గురిచేసి ఎవరికి చెప్పకుండ చేసేవాడు. ఈ విధంగా గ్రామంలోని ముగ్గురు బాలికలపై హరికృష్ణ లైంగిక దాడికి పాల్పడ్డాడని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి హరికృష్ణ చేస్తున్న వికృతి చేష్టలను గమనించి బాలికల తల్లిదండ్రులకు సమాచారం అందించారు ముగ్గురు బాలికల తల్లులు 2022 ఏప్రిల్ 7వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 75/2022, 76/2022, 7/2022, సెక్షన్స్ 376(ఎబి),506 ఐ.పి.సి. %ద% సెక్షన్స్ 5%ద%6 ఆఫ్ పోక్సో చట్టం కింద గొల్లపల్లి పోలీస్ అప్పటి ఎస్సై శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేయగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ జగిత్యాల డీఎస్పీ ప్రకాష్ కేసును విచారించడం జరిగింది. ఈరోజు పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన గౌరవ న్యాయమూర్తి శ్రీమతి నీలిమ నిందితుని పై నేరం రుజువు కాగా నిందితుడికి ఒక్కొక్క కేసుకు 20 సంవత్సరాల చొప్పున కారగార శిక్ష రూ. 5000 జరిమాన, బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పునిచ్చారు. ఈ యొక్క కేస్ లో పీపీ సి. బాల త్రిపుర సుందరి , ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ డీఎస్పీ ప్రకాష్, ఇన్స్పెక్టర్ కోటేశ్వర్, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, గొల్లపల్లి ఎస్సై సిహెచ్ సతీష్, ఎంఎస్. ఎస్.ఐ రాజు నాయక్, కోర్ట్ కానిస్టేబుల్స్ డి. .ఎల్లయ్య, శ్రీధర్ లను, సిఎంఎస్ కానిస్టేబుల్స్ కిరణ్, రాజు నిందితులకు శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అభినందించారు.

# నగరంలో నేడు 249 వ అన్నదాన కార్యక్రమము

పద్మరావునగర్ మార్చ్ 23 (ప్రజామంటలు):

రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, నిరుపేదలకు క్రమం తప్పకుండా స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరంగా కొనసాగిస్తున్న అన్నదాన కార్యక్రమము నేటితో 249వ అన్నదానానికి చేరుకుంటుంది. ప్రభుత్వం ఈ అభాగ్యులందరికి ఆశ్రయం కలిపించాలని స్కై ఫౌండేషన్ ఫౌండర్ %ద% ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్ విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇండియా కూటమిలో మరో చీలిక.. అభ్యర్థుల్ని ప్రకటించేసిన ఆర్జేడీ



బీహార్, మార్చ్ 23 (ప్రజామంటలు):

ఇండియా కూటమిలో మరో చీలిక వచ్చేటట్టు కనిపిస్తోంది. బీహార్‌లో కాంగ్రెస్ పార్టీతో ఆర్జేడీ సీట్ల లెక్క ఇంకా తేలలేదు. కానీ సంకీర్ణ ధర్మాన్ని మాత్రం రాష్ట్రీయ జనతా దళ్ పార్టీ విస్మరించింది. ఏకపక్షంగా 13 చోట్ల ఆర్జేడీ అభ్యర్థులను ఖరారు చేసింది. బీహార్ తొలి విడతలో ఉన్న 4 నాలుగు స్థానాలు ఇందులో ఉన్నాయి. ఆర్జేడీ ఏకపక్షంగా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం రుచించడం లేదు. సివాన్, కతిహార్, మధుబని నియోజకవర్గాలకు ఆర్జేడీ అభ్యర్థులను వెల్లడించింది. ఈ మూడు సీట్లను సీపీఎం ఎంఎల్ కూడా ఆశిస్తోంది. కతిహార్ స్థానం కోసం కాంగ్రెస్, సీపీఎం ఎంఎల్ మధ్య గట్టి పోటీ నెలకొంది. మధుబని సీటు కోసం ఆర్జేడీ, సీపీఐ, సీపీఎం పోటీ పడుతున్నాయి. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ సీట్ల కోసం చర్చలు జరుపుతుండగా ఆర్జేడీ అధినేత 13 మంది అభ్యర్థులను ప్రకటించారు. ముస్లిం, యాదవ్, కుష్వాహా ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులను ప్రకటించారు.బంకా– జై ప్రకాశ్ యాదవ్, సరన్– రోహిణి ఆచార్య, ఉజియార్పూర్– అలోక్ మెహతా, పట్లిపుత్ర–మీసా భారతి, బక్సర్– సుధాకర్ సింగ్, జెహనాబాద్– సురేంద్ర యాదవ్, ముంగర్– అనిత్ మహతో, మధుబని– అష్రఫ్ అలి ఫాత్మీ, వైశాలి– రామా సింగ్‌తో 13 నియోజకవర్గాలకు ఆర్జేడీ అభ్యర్థులను ప్రకటించింది. మరోవైపు సీపీఎం ఎంఎల్, సీపీఐ, సీపీఎం కూడా మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాయి. అరాకు సుదామ ప్రసాద్, అవదేష్– రాయ్ బెగుసరాయ్, ఖగారియాకు సంజయ్ కుష్వాహాను ప్రకటించాయి. ఇదిలా ఉంటే ఇటీవలే ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో చర్చలు జరుపుతున్నామని.. కాంగ్రెస్‌కు సీట్లు ఇస్తామని చెప్పుకొచ్చారు. ఓ వైపు చర్చలు జరుగుతుండగానే.. ఇంకో వైపు అభ్యర్థులను ప్రకటించేసింది. దీనిపై కాంగ్రెస్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. బీహార్‌లో మొత్తం 40 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. ఎన్డీఏ కూటమిలో కూడా ఇటీవల సీట్ల పంపకాలు పూర్తయ్యాయి. బీజేపీకి 17, జేడీయూకి 16, మిగతా స్థానాలు మిత్రపక్షాలకు కేటాయించారు. ఈసారి బీజేపీనే ఒక సీటు ఎక్కువ తీసుకుంది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్.. బీజేపీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

ఎన్నికల బాండ్ల పై పూర్తి విశ్లేషణ..

# ఎన్నికల బాండ్ల రూపంలో నల్లడబ్బు ప్రవాహమా ?

## లాభాలే లేని సంస్థలు వందల కోట్ల చందాలు ఎలా ఇచ్చాయి ?

## లబ్ది పొందిన సంస్థలకు ప్రభుత్వాలు చేకూర్చిన లబ్ది ఏమిటో ప్రజలకు తెలియాలి

(సిహెచ్. వి ప్రభాకర్ రావు)

పార్టీల వారీగాపార్టీల వారీగా 2017-18 నుండి 2022-23వరకు అందుకున్న ఎన్నికల బాండ్ల మొత్తం

| Party | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2022-23 |
|---|---|---|---|---|---|---|
| BJP | 210.00 | 1,450.890 | 2,555.000 | 22.385 | 1,033.7000 | 1294.1499 |
| INC | 5.00 | 383.260 | 317.861 | 10.075 | 236.0995 | 171.0200 |
| AITC | 0.00 | 97.280 | 100.4646 | 42.000 | 528.1430 | 325.1000 |
| NCP | 0.00 | 29.250 | 20.500 | 0.000 | 14.0000 | -- |
| BRS | 0.00 | 141.500 | 89.153 | 0.000 | 153.0000 | -- |
| TDP | 0.00 | 27.500 | 81.600 | 0.000 | 3.5000 | 34.0000 |
| YSR-C | 0.00 | 99.840 | 74.350 | 96.250 | 60.0000 | 52.0000 |
| BJD | 0.00 | 213.500 | 50.500 | 67.000 | 291.0000 | 152.0000 |
| DMK | 0.00 | 0.000 | 45.500 | 80.000 | 306.0000 | 185.0000 |
| SHS | 0.00 | 60.400 | 40.980 | 0.000 | -- | -- |
| AAP* | 0.00 | -- | 17.765 | 5.950 | 25.1200 | 45.4500 |
| JDU | 0.00 | 0.000 | 13.000 | 1.400 | 10.0000 | -- |
| SP | 0.00 | 0.000 | 10.840 | 0.000 | 3.2100 | 0.0000 |
| JDS | 6.03 | 35.250 | 7.500 | 0.000 | 0.0000 | -- |
| SAD | 0.00 | 0.000 | 6.760 | 0.000 | 0.5000 | 0.0000 |
| AIADMK | 0.00 | 0.000 | 6.050 | 0.000 | 0.0000 | 0.0000 |
| RJD | 0.00 | 0.000 | 2.500 | 0.000 | 0.0000 | -- |
| JMM | 0.00 | 0.000 | 1.000 | 0.000 | 0.0000 | -- |
| SDF | 0.00 | 0.500 | 0.000 | 0.000 | 0.0000 | 0.0000 |
| MGP | 0.00 | 0.000 | 0.000 | 0.000 | 0.5500 | -- |
| TOTAL | 221.03 | 2,539.170 | 3,441.324 | 325.060 | 2,664.8225 | -- |

ఎన్నికల బాండ్ల రూపంలో రాజకీయ పార్టీలకు అందిన మొత్తాలలో ఎంత మేరకు నల్లధనం ఉంది, ఎంత మేరకు ఆయా సంస్థలు, వ్యక్తులు తాము నిజాయితీగా ఇచ్చింది అనే విషయం అస్పష్టంగా ఉంది. రాజకీయ పార్టీల నిర్వహణకు ఎంతో కొంత ధనం అవసరమే అయినా, వేళ కోట్ల నిధులతో రాజకీయాలను నిర్వహించాలనుకోవడమే దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టులాంటిది. అధికారంలో ఉన్న బిజెపి తో సహాయ, ప్రాంతీయ పార్టీలకే అధిక మొత్తంలో నిధులు అందాయి. ఈ విషయంలో చాలా మేరకు అవినీతి నిధులే రాజకీయ పార్టీలకు అందాయని, వివిధ అడ్డదారులలో అందిన నిధుల విషయంలో అన్నీ పార్టీలు మౌనంగానే ఉంటున్నాయి. సామాన్య ప్రజలకు ఈ విషయాలు తెలియకుండా టెలివిజన్, పత్రికా రంగములోని పెద్దలు తమ శక్తియుక్తులను అన్నిటినీ వాడుకొంటూ, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారనే విమర్శ ప్రచారంలో ఉంది.

**హైదరాబాద్ కంపనిల పాత్ర**

హైదరాబాద లోని అరబిందో ఫార్మా, మేఘ నిర్మాణ సంస్థ, నవయుగ, యశోద హాస్పిటల్స్, రహేజా, మై హోమ్ సంస్థ, హెట్రో డ్రగ్స్, రెడ్డి లాబ్స్ లాంటి అనేక సంస్థలు రాజకీయ పార్టీలకునిధులు సమకూర్చాయి. గమ్మతేమిటంటే, ఈ సంస్థలన్నీటిపై కేంద్ర విచారణ సంస్థలు దాడి చేసి, సోదాలు చేశాయి. సోదాల తరువాతే నిధులు అందజేశారు. అరబిందహో సంస్థకు చెందిన వ్యక్తి దేళ్లయి లిక్కర్ కేసులు నిందితునిగా ఉంది, అప్రూవర్ గా మారినట్లున్నారు. ఇంకా ఎన్ని కంపనిలు ఉన్నాయో తెలియాల్సిన అవసరం ఉంది.

దేశంలోని అతిన్నత న్యాయస్థానం ఈ ఎన్నికల బాండ్ల చాటటమే ప్రాథమిక హక్కులకు, పారాదర్శకటకు, సామాన్యులు తెలుసుకోవాలనే హక్కుకు భంగం అంటూ కొట్టి వేసిన రోజు నుండి, ఈ బాండ్ల ను అమ్మిన స్టేట్ బ్యాంక్ వాటి వివరాలను బయట పెట్టడానికి ఆడిన నాటకాలను గమనిస్తున్న మేధావులు, ప్రజా సంఘాలు వీటి ప్రభావం సామాన్య ప్రజలపై ఉంటుందని, వారికి ఈ విషయాలన్నీటిని ప్రధాన మీడియా సంస్థలు స్పష్టంగా తెలుపుతాయని భావించారు. కానీ వీలైనంత మేర ప్రధాన పత్రికలు, ముఖ్యంగా ప్రాంతీయ భాషా పత్రికలు, ఛానళ్ళు పూర్తిగా ఈ విషయాన్ని ప్రక్కన బెట్టడం ప్రజాస్వామ్య వాదులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

సామాజిక మాధ్యమాలలో, కొన్ని ఇంగ్లీష్ పత్రికలలో ఏ సంస్థ ఎప్పుడు, ఏ పార్టీకి ఎన్నికల బాణదల రూపంలో నిధులు అందించిందో ప్రకటించారు. వందల కోట్లలో నిధులను ఆయా పార్టీలకు, ముఖ్యంగా కేంద్రంలో, రాష్ట్రాలలో అధికారం లో ఉన్న పార్టీలకు ఇవ్వడం వెనుక ఉన్న ఉద్దేశలను ప్రకటించడంలో జాంకుతున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి వచ్చిన నిధులలో చాలా మేరకు, ఈడీ, ఐ టి, సి బి ఐ ల దాడుల తరువాత ఆయా సంసలు చందాలు ఇచ్చినట్లు పలువురు మేధావులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

కనీసం పది కోట్లు కూడా లాభాలు ఆర్జించలేని అనేక సంస్థలు బిజెపికి వందల కోట్ల చందా ఇవ్వడం, ఆ సంస్థలకు అంతా మొత్తంలో డబ్బు చేరడం వెనుక ఉన్న పెట్టుబడిదారులు ఎవరనే ప్రశ్నకు జవాబు లేదు. అలాగే నిధులు ఇచ్చిన సంస్థలకు వేల కోట్ల విలువగల ప్రాజెక్ట్ లను కేంద్రం కేటాయించినట్లు తెలుస్తుంది. అలాగే కొన్ని రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాలు కూడా ఇదే విధంగా కొన్ని సంస్థలకు లబ్ది చేకూర్చి, నిధులు రాబట్టుకొన్నాయనే ఆరోపణలలో నిజానిజాలను బయటపెట్టాల్సిన అవసరం ఉంది.

అవినీతిని అంతం చేస్తామన్న బిజెపి పరోక్షంగా, ఎన్నికల బాండ్ల రూపంలో నల్ల డబ్బును మార్కెట్ లో ప్రవేశపెట్టిందని అనుకొంటున్నారు. ఎందుకంటే, రాజకీయ పార్టీలకు ఇచ్చే చందా డబ్బులకు ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరం లేదు. దీనికి పూర్తి పన్ను మినహాయింపు ఉంది. అలాగే లాభాలు చూపకుండా వందల కోట్లు ఇవ్వడానికి కొన్ని బడా సంస్థలు బోగస్ కంపనిలను సృష్టించి ఉండవచ్చనే అనుమానాలు ఉన్నాయి. కంపనీ చట్టంలో మార్పు చేసి, ఏ విదేశీ కంపనీ అయినా, తన భారతీయ భాగస్వామ్య కంపనీ ద్వారా రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చ వచ్చని కేంద్రం మనీ లాండరింగ్ కు పాల్పడిందనే ఆరోపణకు జవాబు లేదు.

కంపనీ చట్టంలో గతంలో, తమ గత వరుస మూడు సంవత్సరాల లాభాలలో 7.5 శాతం మాత్రమే, రాజకీయ పార్టీలకు చందాల రూపంలో ఇవ్వవచ్చనే నిభందనను మార్చి, ఎంత మొత్తం అయినా చందా ఇవ్వవచ్చనే వెసులుబాటు కల్పించడంతో, అనేక సంస్థలు ముఖ్యంగా షెల్ కంపనిలు వందల కోట్ల ఎన్నికల బాండ్లను కొని రాజకీయ పార్టీలకు ఇచ్చారనే విషయం బయటపడింది.

ఎన్నికల బాండ్లను కొన్న కంపనిల ఆర్థిక లావాదేవిలపై, వాటిని అందుకొన్న రాజకీయ పార్టీలు వారికి చేకూర్చిన లబ్ది గురించి లోతైన విచారణ జరగాల్సిన అవశ్యం ఉంది. అందరూ దొంగలయితే మాట్లాడేవారు ఎవరనే ప్రశ్న తలెత్తడం వల్లనే రాజకీయ పార్టీలు అంతగా స్పందించడం లేదు. వేలకోట్ల నిధులను సమకూర్చిన సంస్థలన్నీ ప్రజాధనాన్ని ఏదో రూపంలో కొల్లగొట్టడం వల్లనే , తమ తప్పులను దాచుకోవడానికి, లేదా ప్రభుత్వ పనులలో లాబాలను పొందాదానికో ఇంత పెద్ద మొత్తంలో చందాలు ఇచ్చియారనే విషయం మాత్రం స్పష్టం. కానీ సామాన్య ప్రజలకు ఈ విషయాలన్నీటిని చెప్పేవారెవరనే ప్రశ్నకు ప్రజలే సమాధానం వేతుక్కోవాలి. నల్లడబ్బు మరకలు అంటిన రాజకీయ నాయకులను, పార్టీలను ప్రక్కన పెట్టిన రోజే దేశ ప్రజాస్వామ్యానికి కొత్త వెలుగు వస్తుంది.

# ధరల అదుపులో నేతల విఫలం !



ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 40 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదు. వారిచ్చే డబ్బులకు లొంగరాదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించాలి. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. ఇప్పుడు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచుతూ వచ్చింది. అచ్ఛేదిన్ పోయాయన్నట్లుగా కేంద్రం వ్యవహరిస్తోంది. అయితే ఎన్నికలకు ముందు గ్యాస్ ధరలను తగ్గించి మోడీ ఓట్లకు గాలం వేశారు. గత పదేళ్లలో వంటగ్యాస్ ధర తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. ఈ పెరుగుదలతో ఇక వంటింట్లోకి వెళ్లాలంటే గృహిణులు భయపడే పరిస్థితులు దాపురించాయి. గ్యాస్ పేలుతుందో ఏమో అని మహిళలు కలవరిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్ సబ్సిడీ ఇస్తున్నా అది కొందరికి మాత్రమే అందుతోంది. ఇంతటి భయంకర పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవు. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. ఈ ఎన్నికల సందర్భంగా ప్రజలు పాలకలు కర్చులపై చర్చించాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. దీనికితోడు ఇప్పుడు సబ్సిడీ మొత్తంగా తగ్గించేశారు. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. మోడీ ఏ ముహూర్తానా అడుగు పెట్టాడో కానీ పెట్రో ధరలతో పాటు గ్యాస్ ధరలు పెరుగుదలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. పెరిగిన పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరల కారణంగా ఒక్కో కుటుంబంపై నెలకు కనీసం అదనంగా వేయి భారం పడనుంది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగుతున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యవయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఓ ఫ్లాట్ కొనుక్కోవడం కూడా దుర్లభంగా మారింది. రిజిస్ట్రేషన్, జిఎస్టీల ఛార్జీలే కనీసం 20 లక్ష వరకు చెల్లించాల్సి వస్తోంది. వీటిని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. కేవలం ఆదాయం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్నాయి. ఎన్నికల ముందు తాయిలాలు ప్రకటించడం, తరవాత స్వారీ చేయడం అలవాటు చేసుకున్న నేతలను దూరం పెట్టి నిజాయితీగా పనిచేసే వారినే ఎన్నుకోవాలి.



## హోళీ..వసంతాగమన సూచిక !

**తిరుమల మార్చి 23 (ప్రజామంటలు):** ఫాల్గుణ పౌర్ణమిని మహా ఫాల్గుని, డోలికా పూర్ణిమ అని హోలికా పూర్ణిమ అని కూడా అంటారు. ఈ రోజున లక్ష్మీనారాయణ వ్రతం చేసి స్వామిని ఊయలలో ఉంచి జోలపడతారు. కాబట్టి దీనిని డోలికా పూర్ణిమ అంటారు. కృష్ణ భగవానున్ని ఊయల్లో వేసిన వేడుకకు గుర్తుగా బెంగాల్‌లో డోలికోత్సవాన్ని జరుపుకుంటారు. పాల్గుణ పౌర్ణమి మరుసటి రోజు నుండే వసంత మాసం ప్రారంభమవుతుంది. ఈ రోజు చందనంతో సహా మామిడి పూతను తిన్నవారు సంవత్సరమంతా సుఖంగా ఉంటారు.ప్రకృతిలో సరికొత్త సొగసు కనుల విందు చేస్తుందంటే అది వసంత రుతువు ఆగమనానికి గుర్తింపు మాత్రమే కాదు.. మనుషుల్లో ఉత్సాహానికి కారణం కూడా. ఎందుకంటే ఆ రుతువులోనే ఎండిన చెట్లు, కొమ్మలు, రెమ్మలు చిగురిస్తాయి. అంతేనా ఆ కొమ్మలపైన కుహూ.. కుహూ.. అంటూ మనసు పులకరించేలా కోయిలమ్మ మధుర గానాలతో వీనుల విందు చేస్తుంది. మరోవైపు ఆ పచ్చదనపు ప్రకృతి సోయగాలు పుష్ప పరిమళ వికాసాలు అన్నీ ఏకమై ఆవిష్కృతమవుతాయి. ఆ ఆనందభరిత సమయాన చిన్న, పెద్ద, ఆడ, మగ తేడాలు లేకుండా కులమతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా జరుపుకునే తొలి వేడుక హోలీ..




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ (స్కాయిల్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.

mantalukathalu@gmail.com

## బండల మీద రాతలు

### అంగలకుదిటి గోవిందమ్మ !



మా పెళ్ళయిన చాలా కాలం దాకా పిల్లలు కలగలేదు. మా అత్తగారు ఎంతో ఆత్రంగా పిల్లల కోసం ఎదురుచూసేది. ఆమెకు మా వారు ఒక్కడే కొడుకు కావడంతో, మా సంతానం కోసం ఆరాట పడేది. మా మామగారు మా పెళ్ళికి ముందే చనిపోయారు. ఇరవై ఏళ్ళ తర్వాత మా మాగ్గరి ఆశలకు రూపం పోసుకుని అమ్మాయి పుట్టింది. మా ఇల్లు ఆనందోత్సాహాలతో నిండిపోయింది

మా అమ్మాయికి సంవత్సరం నిండేసరికి మాటలు పూర్తిగా వచ్చేశాయి. పేర్లు, నెలల పేర్లు, వారాల పేర్లు, నెలల ఇంగ్లీషు నెలల పేర్లు, తిధుల పేర్లు అంటూ ఏది నేర్పించినా నేర్చేసుకునేది. అన్నీ బాగా నేర్చుకుంటోందని పుస్తకం కొనుక్కొచ్చి బొమ్మలు చూపించటం మొదలుపెట్టాం. బొమ్మలు చూపించి పేర్లు చెపితే చక్కగా చెప్పేసేది. ఇలా ఏమి నేర్పించినా చకచకా చెప్పేసేయటంతో అందరూ మెచ్చుకునేవారు. ఇంటి చుట్టు పక్కల వాళ్ళందరూ మెచ్చుకుంటుంటే మాకు మనసులో చాలా సంతోషమనిపించేది.

మూడేళ్ళు వచ్చేసరికి ఎబిసిడిలు, ఏ బి సి డి లు, అ ఆ లు కూడా నేర్పించడం మొదలుపెట్టాము. నక్షత్రాల పేర్లు, ప్రభవ, విభవ అంటూ సంవత్సరాల పేర్లు చెపితే పొల్లు పోకుండా చెప్పేది. చందమామ రావే, చిట్టి చిలకమ్మా, చేత వెన్న ముద్ద వంటి పద్యాలను రోజూ చెప్పించేదాన్ని ఆరు బయట మంచాలు వేసుకుని పక్కలో మా అమ్మాయిని పడుకోబెట్టుకుని పద్యాలు పాటలు చెప్తుంటే పలికేది. మెల్లగా పద్యాలు అన్నీ అప్ప జెప్పటం మొదలు పెట్టింది.

అప్పట్లో ఐదో ఏడు వచ్చాకే బడికి పంపించేవారు మా వారు అమ్మాయికి ఘనంగా అక్షరాభ్యాసం చేయించి బడికి పంపాలనుకున్నారు. కాబట్టి ఐదో ఏడు వచ్చేదాకా, అక్షరాభ్యాసం చేసేదాకా చేత్తో ఏమీ రాయ కూడదు. అందువలన పలక బలపం తాకకుండా అంటే చేత్తో రాయించకుండా పాఠాలు చెప్పాలన్నమాట కేవలం నోటితోనే అన్నీ చదివించాలనుకున్నాం. ఆ సమయంలో మా కుటుంబానికి సన్నిహితులైన ఒక కవిగారు తన పుస్తకాన్ని ముద్రించుకోవడానికి సహాయాన్ని అర్థించారు. ఆ పుస్తరానికి మేమే ఆర్థిక సహాయం చేసి వారి రచనను వెలుగులోకి తీసుకువచ్చాము. ఆ కవిగారు మా కుటుంబ ఫోటోలను పుస్తకంలో ప్రచురించి చక్కని పద్యాలతో మా కుటుంబ చరిత్రను రాశారు. అలా మూడేళ్ళకే మా అమ్మాయి పోటో పద్య కావ్యంలో ప్రచురితమైంది. ఈ కావ్యానికి ముందు మాట ఎవరు రాశారనుకుంటున్నారు. తొలి జ్ఞానపీట అవార్డు గ్రహీత విద్యనాథ సత్యనారాయణ గారు.

ఐదో ఏడు వచ్చేసరికి వేమన శతకాలు, సుమతీ శతకాలు కరుణ శ్రీ పద్యాలు వంటి వన్నీ నేర్పించాం. వీటితో పాటు ఇంగ్లీషు పుస్తకాలను కూడా తెప్పించి చెప్పేదాన్ని. వాళ్ళ నాన్నేమో రైసుమిల్లు పనులతో బిజీగా ఉండేశారు. ఎ ఫర్ యాపిల్, బి ఫర్ బ్యాట్ అంటూ రోజూ వంట చేసుకునేటపుడు పిల్లను పక్కనే కూర్చో బెట్టుకుని చెప్తుండేదాన్ని. అలాగే ట్వింకిల్ ట్వింకిల్, లిటిల్ స్టార్, పుస్సీ కాట్ పుస్సీ కాట్ అనే ఇంగ్లీషు పద్యాల పుస్తకం కూడా పూర్తి చేసేసింది.

ఇంటికి ఎవరు చుట్టాలొచ్చినా, తెలిసిన వాళ్ళొచ్చినా మేము అమ్మాయి చేత పద్యాలు చెప్పించటం వచ్చిన వాళ్ళు ఆశ్చర్యపోయి పొగడటం నిత్యకృత్యమైపోయింది. అందరు మా అమ్మాయిని పొగుడుతుంటే మాకు సంతోషంగా ఉన్న లోపల్లోపల దిష్టి తగులుతుందేమోనని భయంగా ఉండేది. అసలే ఎన్నో సంవత్సరాలు పూజలు పునస్కారాలు చెసి పెద్దపరేషన్ చేయించుకుని మరీ కన్నాము. ఆ రోజుల్లో పెద్దాపరేషన్ అంటే చాలా ప్రమాదం అని భయపడేవారు. మా అమ్ముయి పుట్టినపుడు చేసిన ఆపరేషనే కుట్లు మానడానికి సంవత్సర కాలా పట్టింది.

మా అమ్మాయి అక్షరాభ్యాసం చెయ్యడానికి బోలెడు సన్నాహాలు చేస్తున్నా. ప్రముఖ కవులను, పండితులనూ ఆహ్వాదించాలని సిద్ధం చేసుకున్నాం. ఆనాడు పేరు గాంచిన కవి పండితులందరినీ మా ఇంటి పండుగకు పిలిచాము. ఆ సమయంలో ప్రముఖ కవి పండితులు శ్రీ విశ్వనాధ సత్యనారాయణ గారిని కూడా పిలిస్తే బాగుంటుందని కవి మిత్రులు అభిప్రాయపడ్డారు. కళా ప్రపూర్ణ కొండూరు రాఘవాచారి, గణిత అవధానులు పులివర్తి, శరచార్యులు, సంస్కృత పండితులు మునుగంటి కృపాచార్యులు, అష్టావధానులు బంగవోలు ఆదిశేష శర్మ వంటి పడితులు ఎందరో హాజరె అమ్మాయిని ఆశీర్వహించారు. ఓనమః శివాయః, సిద్ధం నమః అంటూ వేలితో బియ్యంలో దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు. అంత మంది పండితుల సమక్షంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అంగరంగ వైబోగంగా జరపటం ఎంతో గొప్పగా ఉన్నది.

అక్షరాభ్యాసం తరువాత మా అమ్మాయిని స్కూలుకు పంపలేదు. బిఏ బియిడి చదివి ఖాళీగా, ఉద్యోగం లేకుండా ఉన్న మాస్టారును ఇంటికి పిలిపించి చదువు చెప్పించాం. అ ఆ లు ఎ బి సి డిలు రాయించటం నేర్పించేవాడు మాస్టారు. రోజు మాస్టర్ దగ్గర కూర్చుని శ్రద్ధగా నేర్చుకున్నది. చెప్పినవి చదివేవి. రాయమన్నవి రాసేది.

ఇక్కడే ఒక విచిత్రమైన విషయం చెప్పాలి. అప్పట్లో పలక మీద రాసుకునేవాళ్ళు. అది కూడా మట్టి ఉండేవి పలక మీద అ ఆ లు రాసిచ్చి దిద్దించే వాడు మాస్టార్. అ ఆ లు మొత్తం నేర్చేసుకున్నది. పలక మీద దిద్దించే విధంగానే అ ఆ లు పెద్దగా రాసేది. ఒక రాజు మాస్టర్ వర్ణమాల మొత్తం రాసి పెట్టమని హెూం వర్కుకు ఇచ్చాడు. మా అమ్మాయి పలక మీద ఒక వైపు అ, ఆ రెండవ వైపు ఇ, ఈ లు రాసేసింది. మిగతావి ఎక్కడ రాయాలో తనకు తెలియ లేదు. మొత్తం వర్ణమాల ఎలా రాయాలని నన్ను అడిగింది.

నాకో ఉపాయం వచ్చింది. మా ఇల్లంతా నల్లని నాపరాయి బండలే. ఒక బండ చూపించి దాని మీద రాయమని చెప్పాను. చక్కగా బంప మీద అ ఆలు మొత్తం రాసేసింది. పెద్ద పెద్ద అక్షరాలతో మచ్చటగా రాసింది చెప్పనే లేదు కదా మా అమ్మాయి రాత ముత్యాల వరసలా ఉంటుంది. పెద్ద నాపరాయి నిండా అ ఆలు మొత్తం 56 అక్షరాలు రాసి పెట్టి మాస్టారుకు చూపించింది . మాస్టారు బాగుందని మెచ్చుకున్నాడు. రోజూ ఇచ్చే హెూంవర్కును బండల మీదనే రాయమని చెప్పేవాడు. నేను వంట కోసం కూరగాయలు తరుక్కుంటుంటే తను చక్కగా అక్షరాలు రాసుకుంటుండేది. గుణింతాలు నేర్చుకునేటపుడు ఒక్కొక్క బండ మీద ఒక్కొక్క గుణింతం రాసి పెట్టేది . తెల్లవారి మాస్టర్ వచ్చి చూసే దాకా ఎవర్ని తొక్కనిచ్చేది కాదు. నేనేమో నడవటానికి ఒక వరస బండలను వదిలి రాసుకోమని చెప్పేదాన్ని. రాత్రికి ఇంటికి వచ్చిన వాళ్ళ నాన్నకు తను రాసిన హెూంవర్కును తొక్కకుండా నడవాలని జాగ్రత్తలు చెప్పేది. తెల్లవారాక మాస్టార్రు వచ్చి గుణింతాలు బాగా రాశావని చెప్పేదాకా జాగ్రతగా చూసుకునేది మాస్టారు చూశాక నేను తడిబట్టతో ఈ బండలన్నీ తుడిచేసి శుభ్రంగా పెట్టేదాన్ని. మరల మాస్టారు వెళ్ళిపోయాక హెూంవర్కులు చెయ్యాలి కదా!

అందరు పలకల మీదా, బ్లాక్ బోర్డుల మీదా అక్షరాలు రాయటం నేర్చుకుంటే మా అమ్మాయి మాత్రం బండల మీద అక్షరాలు రాయటం నేర్చుకుంది. ఇదీ ఆ కాలం నాటి చదువులు. నాపరాయి బండల మీద బలపాలతో రాసి చదువుకోవడం ఈనాటి మీ తరానికి విచిత్రంగా అనిపిస్తుంది అందుకే ఈ హెూం థియేటర్ లో నేను మా అమ్మాయి చదువు గురించి మీకు చెప్పాలనుకున్నారు. ఆ కాలం నాటి చదువులు గురించి మీకు తెలియ జేస్తున్నాను.

-రాణి కండెపి, సిరిసిల్ల

# విభజన సమస్యలపై మాట్లాడని బిజెపి

## గెలుపు ధీమాతో టిడిపి అధినేత బాటు - గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం



**అమరావతి,మార్చి23 (ప్రజామంటలు):** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న ఎన్‌డిఏ కూటమి.. అక్కడి సమస్యలను ప్రస్తావించడం లేదు. అవినీతిపై మాట్లాడడం లేదు. గెలిస్తే ఏం చేస్తామో బిజెపి చెప్పడం లేదు. విభజన సమస్యలపై ప్రస్తావించడం లేదు. టిడిపి-జనసేన కూడా కేవలం బిజెపితో పొత్తు ఉంటే గెలుస్తామన్న ధీమాలో ముందుకు సాగుతోంది. ఇకపోతే గెలుపుపై టిడిపి అధినేత ధీమాలో ఉన్నారు. ఇందుకోసం అభ్యర్థులను మార్చడంలో కూడా టీడీపీ అధినేత వెనకాడట్లేదు. సర్వేలు, స్థానికంగా ఉన్న పరిస్థితుల ఆధారంగా మళ్లీ కసరత్తులు చేసి.. మార్పులు, చేర్పులు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళావెంకట్రావును విజయనగరం జిల్లా గజపతినగరంలో నిలపాలని ఆ పార్టీ అధిష్ఠానం యోచిస్తోంది. ఆయన గతంలో ఎచ్చెర్లకు ప్రాతినిధ్యం వహించారు. మొదట శ్రీకాకుళం అసెంబ్లీ స్థానాన్ని బీజేపీకి ఇచ్చిన ఆ పార్టీ.. తర్వాత వెనక్కి తీసుకుని ఎచ్చెర్లను కేటాయించింది. దీంతో కళాను గజపతినగరానికి మార్చే విషయమై చర్చ నడుస్తోందంటున్నారు. కొద్ది రోజుల క్రితమే గజపతినగరానికి కొండపల్లి శ్రీనివాస్‌ను టీడీపీ అభ్యర్థిగా ప్రకటించారు. అయితే ఆయనకు అంత అనుకూలత రావడం లేదని ప్రచారం జరుగుతోంది.చీపురుపల్లికి ప్రస్తుతం కిమిడి నాగార్జున ఇన్‌చార్జిగా ఉన్నారు. అక్కడ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును నిలపాలని టీడీపీ నాయకత్వం భావిస్తోంది. విశాఖలోని భీమిలిపై ఇంకా తర్జనభర్జనలు సాగుతున్నాయి. ప్రకాశం జిల్లా దర్శిలో ప్రవాసాంధ్రుడు గరికపాటి వెంకట్, ప్రస్తుత ఇన్‌చార్జి గోరంట్ల రవికుమార్, గొట్టిపాటి లక్ష్మి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వెంకట్ కొంత కాలంగా ఆ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనంతపురం జిల్లా అనంతపురం అర్బన్, గుంతకల్లు, అన్నమయ్య జిల్లా రాజంపేట, కర్నూలు జిల్లా ఆలూరుపై టీడీపీ ఇంకా నిర్ణయానికి రాలేదు. కర్నూలు జిల్లా ఆదోని సీటును బీజేపీకి ఇచ్చారు. ఇప్పుడు దానిని వెనక్కి తీసుకుని ఆలూరు కేటాయించే ప్రతిపాదనపై మధ్య చర్చ నడుస్తోంది. లోక్‌సభ సీట్లలో ఇంకా ఒంగోలు, అనంతపురం, కడప, రాజంపేట అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఇందులో ఒంగోలులో మాగుంట రాఘవరెడ్డిని నిలపాలని గతంలో అనుకున్నారు. కానీ ఢిల్లీ మద్యం కేసులో తాజా పరిణామాలతో రాఘవరెడ్డి స్థానంలో ఆయన తండ్రి, సిటింగ్ వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేరు ముందుకొచ్చినట్లు చెబుతున్నారు.

# విరాళాలు లేకుండా పార్టీలను నడపడం కష్టం

## ఎన్నికల బాండ్లపై గడ్కరీ సంచలన వ్యాఖ్యలు



**గాంధీనగర్, మార్చి 23 (ప్రజామంటలు):** లోక్‌సభ ఎన్నికల వేళ దేశవ్యాప్తంగా ఎన్నికల బాండ్లపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతోంది. ఈ విషయంలో అన్ని పార్టీల కంటే ఎక్కువగా లాభపడింది ఒక్క బీజేపీయేనంటూ విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఈ అంశాన్ని ఎదుర్కొనడానికి అధికార బీజేపీ నానాకష్టాలు పడుతోంది. ఎందుకంటే మోదీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకొచ్చిన చట్టం కావడంతో అందరూ వేలు పెట్టి ఆ పార్టీనే చూపిస్తున్నారు. విరాళాలు లేకుండా రాజకీయ పార్టీలను నడపడం కష్టమని సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ. మంచి ఉద్దేశంతో కేంద్రం ఎన్నికల బాండ్ల స్కీమ్‌ను తీసుకొచ్చిందన్నారు. ఆర్థిక వనరులు లేకుండా ఏ పార్టీ మనుగడ సాధించలేదన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని, నిధుల్లేకుండా పార్టీలు ఎన్నికల్లో ఎలా పోరాడుతాయని ప్రశ్నించారు. పారదర్శకత ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం బాండ్ల పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. లోపాలను సరిదిద్దాలని పార్టీలను న్యాయస్థానం కోరితే బాగుండేదని మనసులోని మాట బయటపెట్టారు. అలాంటి ఆదేశాలొస్తే పార్టీలన్నీ కూర్చుని దీనిపై చర్చించు కోవాలన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి గడ్కరీ ఈ అంశంపై మాట్లాడారు. అరుణ్‌జైట్లీ ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు ఈ స్కీమ్ గురించి జరిగిన చర్చల్లో తాను ఉన్నానని గుర్తు చేశారు. కొన్నిదేశాల్లో అయితే రాజకీయ పార్టీలకు ప్రభుత్వాలే నేరుగా నిధులు సమకూరుస్తాయని, మన దగ్గర అలాంటి వ్యవస్థ లేదన్నారు. అందుకే కేంద్రం ఈ స్కీమ్‌ని తీసుకొచ్చిందన్నారు. దీనివెనుక అసలు ఉద్దేశం పార్టీలు నేరుగా నిధులు పొందేందుకేనని వెల్లడించారు. అధికారంలో ఉన్న పార్టీ మారితే సమస్యలు తలెత్తుతాయన్న కారణంతోనే దాతల పేర్లు బయట పెట్టలేదన్నారు. అంతకుముందు ఇదే అంశంపై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా కూడా మాట్లాడారు. బీజేపీ కంటే విపక్షాలకే ఎక్కువ నిధులు వచ్చాయని కౌంటర్ ఎటాక్ ఇచ్చారు. మొత్తం బాండ్ల ద్వారా వచ్చిన నిధుల్లో బీజేపీకి కేవలం ఆరువేల కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయని, మిగతా 14వేల కోట్ల రూపాయలు ఎక్కడకు వెళ్లాయని ప్రశ్నించారు. అవి విపక్షాలకు వెళ్లిన మాట వాస్తవం కాదా అంటూ ఎదురు ప్రశ్నవేశారు. పనిలోపనిగా కాంగ్రెస్‌పైనా విమర్శలు గుప్పించిన విషయం తెల్సిందే. ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్‌ని రద్దు చేస్తూ గతనెల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. న్యాయస్థానం ఆదేశాల ప్రకారం బాండ్ల వివరాలను సీఈసీకి ఎస్‌బీఐ సమర్పించింది. పార్టీలకు నేతలు ఇచ్చిన వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం పబ్లిక్ డొమెన్లలో పెట్టింది.

## ఇసుక అక్రమ రవాణా మూడు ట్రాక్టర్ల పట్టివేత




గొల్లపల్లి మార్చ్ 23 (ప్రజా మంటలు): గొల్లపెల్లి మండలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన మూడు ట్రాక్టర్లతో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా ముగ్గురిని చిల్వకోడూరు గ్రామ శివారు వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్. సతీష్ తెలిపారు.

## బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 7న లోక కళ్యాణార్థం

### పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు



హైదరాబాద్ మార్చి 23 (ప్రజామంటలు): నెల 19 వ తేదీన మహా భాగ్య నగర బ్రాహ్మణ సేవా సమితి ఆద్వర్యంలో సమితి అద్యక్షులు బ్రహ్మ శ్రీ దోర్బల కృష్ణమూర్తి శర్మ అధ్యక్షతన మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లి గ్రామంలో జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శి బ్రహ్మ శ్రీ ఘణపురం శ్యాంసుదర్ శర్మ గృహంలో బ్రాహ్మణ పెద్దలు సమావేశమై అన్ని బ్రాహ్మణ సంఘాలను ఏకం చేయాలని, హైందవ ధర్మ పరిరక్షణ మరియు భారతీయ సనాతన సాంప్రదాయ విలువలను కాపాడే విధంగా విధి విధానాలు రూపొందించాలని సమావేశానికి హజరైన పెద్దలు సూచించారు. దీనికి గాను మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘాల ఐక్య వేదిక గా నామకరణం చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ప్రిల్ నెల 7 వతేదీ ఆదివారం లోక కళ్యాణార్థం, ప్రజలకు మేలు జరగాలనే సంకల్పం తో మల్కాజిగిరి ఆనంద్ బాగ్ లో గల బృందావన్ గార్డెన్స్ లో పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించాలని అందుకు గాను అన్ని బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులను కలుసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేసే విషయమై అతి త్వరలో సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు.

## ఎమ్మెల్యే రఘునందన్ రావు కు మహా భాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేత

### ఆశీర్వచనం చేసిన సమితి బాధ్యులు





హైదరాబాద్ మార్చ్ 23 (ప్రజామంటలు): మహాభాగ్యనగర బ్రాహ్మణ సేవా సమితి వార్షికోత్సవ వేడుకలు ఈ సంవత్సరం కాశ్మీర్ లోని వైష్ణో దేవి ఆలయంలో నిర్వహించనున్న నేపథ్యంలో కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మరియు ప్రస్తుత మెదక్ లోకసభ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు కు అందజేశారు. అదేవిధంగా రఘునందన్ రావు జన్మదినం సంధర్భంగా మన మహా భాగ్యనగర బ్రాహ్మణసేవా సమితి అధ్యక్షులు బ్రహ్మ శ్రీ దోర్బల కృష్ణమూర్తి శర్మ , కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మ శ్రీ సిరిసిల్ల రామ శర్మ , ఉపాధ్యక్షులు బ్రహ్మ శ్రీ రాజనాల వేంకటేశ్వర శర్మ మతుకు మల్లీ అభినవ సుబ్రహ్మణ్య సంతోష్ వెంకట సూర్యనారాయణ శర్మ, వజ్జల సాయి కృష్ణ శర్మ వేదాశీర్వచనము చేశారు.

## బీర్పూర్ మండల బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా బిజెపి లోకి చేరికలు



జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చి 23 (ప్రజామంటలు): బీర్పూర్ మండల్ బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భోగ శ్రావణి సమక్షంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పార్టీ లోకి ఆహ్వానిస్తు వారికీ భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగన్న, జడ్పీటీసీ పాత పద్మ రమేష్, బీర్పూర్ అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, సారంగాపూర్ మండల అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ లు అడ్లూరి, ఆది



హైదరాబాద్ మార్చి 23 (ప్రజామంటలు): ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వేములవాడ ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైతులకు సాగునీటిని అందించే విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ధర్మపురి నియోజకవర్గ రైతులకు వెంటనే నీరు అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

## రాజకీయ దురుద్దేశంతో కాంగ్రెస్ బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేసి

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ సర్కార్ - టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి




హైదరాబాద్ మార్చి 23 (ప్రజామంటలు): రాజకీయ దురుద్దేశంతో కాంగ్రెస్ బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేసి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో శనివారంనాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేసి డబ్బులు వాడకుండా ఆంక్షలు విధించడం సమంజసం కాదన్నారు. బిజెపి పార్టీ ప్రతిపక్ష పార్టీలను ఇబ్బంది పెడుతూ బాండ్ల పేరిట, ఫండ్స్ పేరిట వేల కోట్లను మాత్రం దండుకోంటుదనీ ఆరోపించారు. దర్యాప్తు సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకొని మోడీ సర్కార్ ప్రతిపక్షాలపై దౌర్జన్యాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు . ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ రాజకీయ దురుద్దేశంతో ప్రతి పక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న మోడీ సర్కార్ కు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస్ రావు, జడ్పీటీసీ రాజేందర్ రావు





జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చి 23 (ప్రజామంటలు): రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి దీప్ దాస్ మున్షీ సమక్షంలో శనివారం రోజున మాజీ వెల్గటూర్ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస్ రావు,జడ్పీటీసీ రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. అనంతరం ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి : అబ్దుల్ రెహమాన్




కరీంనగర్ మార్చి 23 (ప్రజామంటలు): 2014లో తెలంగాణ వచ్చిన తర్వాత కాంగ్రెస్ చాలా గడ్డు కాలము ఎదుర్కొన్నది.. అప్పుడు జెండా పట్టేవాడు ,మోసేవాడు ఓన్లీ కార్యకర్తలే నాయకులందరూ %u=హా% లో వెళ్లిపోయారు.. గత పది సంవత్సరాలలో ఎన్నో నిర్బంధాలు ఎన్నో అక్రమ అరెస్టులు ,ఎన్నో అక్రమ కేసులు నమోదయ్యాయి అధికార పార్టీ దౌర్జన్యాలు , బెదిరింపులకు గురిచేసిన భయపడకుండా ఎత్తిన జెండా దించకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పార్టీ అధికారం లో రావడం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. కార్యకర్తలు పార్టీ కష్ట కాలంలో పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ధర్నాలు, రాస్తా రోకోలు నడిపించిన కార్యకర్తల కష్టాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మరియు బీసీ మరియు ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మరియు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మర్చిపోకుండా సముచిత స్థానం ఇవ్వాలని వారి వారి కష్టానికి అర్హతలను బట్టీ తగిన నామినేటెడ్ పోస్టులను కరుడ గట్టిన కాంగ్రెస్ కార్యకర్తలను భర్తీ చేయాలని వారికే ఇవ్వాలని ఇతర పార్టీల నుండి వచ్చిన వారు సీనియర్ నాయకులు మాజీ నాయకులు అని రాసుకుంటున్నారు భు- కబ్జాదారులను మరియు దొంగలను పార్టీ లో చేర్చుకోవద్దని ఫిరాయింపుదారులకు ఎలాంటి నామినేటెడ్ పోస్టులు కానీ పార్టీ పదవులు ఇవ్వవద్దని మనవి చేస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో మహమ్మద్ అమీర్, ఇమ్రాన్, రోడ్ల సతీష్, వసీం, పోరండ్ల రమేష్, దన్నా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడికి యత్నించిన ఇన్స్ స్పెక్టర్ సస్పెండ్



భూపాలపల్లి మార్చ్ 23 (ప్రజామంటలు): మైనర్ బాలిక పై లైంగిక దాడికి యత్నించి ఫోక్సో కేసులో అరెస్టయిన భూపాలపల్లి జిల్లా సైబర్ క్రైం ఇన్స్ స్పెక్టర్ బండారి సంపత్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ ఎ. వి. రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేసారు. భూపాలపల్లి జిల్లాలో సైబర్ క్రైం ఇన్స్ స్పెక్టర్ గా పనిచేస్తున్న బండారి సంపత్ కుమార్ గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కేయూసి పోలీస్ స్టేషన్ ఎస్. ఐ గా విధులు నిర్వహించే సమయంలో ఒక మహిళతో ఏర్పడింది. సదరు మహిళ కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఓ కాలనీలో నివాసం వుంటోంది. ఇన్స్ స్పెక్టర్ సంపత్ పరిచయంతో మహిళ కాపురంలో గొడవలు రావడంతో భర్తతో దూరమైన మహిళ తో ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ సహాజీవనం చేయసాగాడు., దీనితో సదరు మహిళా భర్త గతంలో వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేయగా సంపత్ కుమార్ సిపి రంగనాథ్ వీఆర్ అటాచ్ చేసారు. కొద్ది రోజుల తర్వాత సంపత్ కుమార్ కు ఇన్స్ స్పెక్టర్ గా పదోన్నతి పై భూపాలపల్లి జిల్లా సైబర్ క్రైం ఇన్స్ స్పెక్టర్ నియమించబడ్డాడు. ఇదే క్రమంలో ఇన్స్ స్పెక్టర్ సంపత్ సదరు మహిళ వద్దకు వస్తూ పోతున్న క్రమంలో సంపత్ దృష్టి మహిళ కుమార్తె పై పడింది. ఇటీవల కాలం ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ ఆ బాలికపై అత్యాచారానికి యత్నించాడు. ఈ సంఘటనతో సదరు మహిళ కేయుసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ అనంతరం ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ పోలీసులు ఫోక్సో కేసు క్రింద అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. భద్రత కల్పించాల్సిన పోలీస్ అధికారి బాలిక పై అత్యాచారానికి యత్నించినందుకు ఇన్స్ స్పెక్టర్ సంపత్ పై శాఖపరమైన తీసుకునే చర్యల్లో భాగంగా భూపాల్ పల్లి సైబర్ క్రైమ్ ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ ను సస్పెండ్ చేస్తూన్నట్లుగా మల్టీ జోన్ 1 ఐజీ ఎ.వి. రంగనాథ్ వెల్లడించారు.

## గొల్లపల్లిలో పోషణ పక్షోత్సవం, ముగింపు కార్యక్రమం




గొల్లపల్లి మార్చ్ 23 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలంలోని గ్రామంలో పోషణ పక్షోత్సవం ముగింపు కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం ఈ కార్యక్రమంలో పోషణ బీ, పడాయి బీ, బాల్యారంభ దశ ఈసిసిఈ లెర్నింగ్ కార్నర్స్ కమ్యూనిటీ కేంద్రీకృత ఖేలో ఔర్ పడో కార్యక్రమంలో బొమ్మలు అధారిత అభ్యాసం ను స్వదేశీ బొమ్మలను ప్రోత్సహిస్తూ పిల్లలను అంగన్వాడీ కేంద్రం నకు పూర్వ ప్రాథమిక విద్యకు పంపించవలనని అంగన్వాడీ పిల్లలకు పోషకాహార ఆవశ్యకతను తెలియజేయడానికి పిల్లలతో నాటకీకరణ చేయించి వేషాధారణ చేసిచిరుధాన్యాలు గింజ ధాన్యాలు ఆకుకూరలు కూరగాయలు అలంకరణ చేసి పిల్లలను ప్రత్యక్షంగా చూపిస్తూ తల్లులకు మానవ శరీరానికి రోజు ఎటువంటి ఆహార పదార్థాలు తీసుకొనవలెనని పిల్లలను ప్రత్యక్షంగా చూపిస్తూ వారు రోజు ఆహారాల్లో ఆకుకూరలు కూరగాయలు గింజ ధాన్యాలు చిరుధాన్యాలు పాలు పండ్లు గుడ్లు, గ్రామీణ ప్రాంతాలలో దొరికే ఆహార పదార్థాలను రోజూ ఆహారంలో తీసుకొనవలెనని పెరటి తోటల పెంపకం ప్రతి ఇంటిలో ఆకుకూరలు పుదీనా కూరగాయలు తప్పనిసరిగా పండించవలనని వేస్ట్ నీరునిచెట్లకు పారే విధంగా చూడవలెనని గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన ఆహారము ఆరోగ్యం కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు ఆరు నెలలు దాటిన తర్వాత అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసన్న చేసిన తర్వాత అనుబంధాహారము మొదలు పెట్టవలెనని తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధాహారమిస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లుపాలు ఇవ్వవలెనని పిల్లలు ఎటువంటి జబ్బున పడకుండా జాగ్రత్తగా ఉంటారని ఇంటి లోపల వర్షపు నీటిని ఎలా సంరక్షించుకోవాలి పరిసరాల పరిశుభ్రత ఎండాకాలం వచ్చింది కాబట్టి పిల్లలు పెద్ద మనుషులు ఎండలు తిరగకుండా ఎండ దెబ్బ తాకకుండా తీసుకొనవలసిన జాగ్రత్తల గూర్చి తల్లులకు అవగాహన కలిగించ నినది ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేయడం ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణి బాలెంత ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల పిల్లల ఇండ్లను సందర్శించి ఇంటింటికి అంగన్వాడి బుక్కు ద్వారా సందర్శించి వారికి వాడి కుటుంబ సభ్యులకు వారు తీసుకోవలసిన ఆహారము ఆరోగ్యము బరువు గూర్చి అవగాహన కలిగించనైనది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, ఏఎన్ఎం రజిత, అంగన్వాడీ టీచర్స్ ఉమ, సరోజన, అనంతలక్ష్మి, హరి ప్రియ, విజయ, జమున, గర్భవతులు, బాలింతలు, పిల్లలు, తల్లులు, ఆయాలు పాల్గొన్నారు.

## నేటినుండి ధర్మపురీశుల తెప్పోత్సవాలు కోనేటి నీటిపై నారసింహ, వేంకటేశ్వర ప్రదక్షిణలు

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494



ధర్మపురి మార్చి 23 (ప్రజామంటలు): దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా, నవనారసింహ క్షేత్రాలలో నొకటిగా వాసికెక్కిన సాంప్రదాయాల సిరియైన ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా శ్రీయోగా నంద, ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల తెప్పోత్సవ, డోలో త్సవాలు మార్చి 24,25,26వ తేదీలలో ఆది, సోమ మంగళ వారాలలో వరుసగా జరుగ నున్నాయి. ధర్మ పురి పట్టణ నడి బొడ్డున వెలసి విశేష పౌరాణిక, చారిత్రిక, ఐతి హాసిక ప్రాధాన్యతను కలిగిన, దక్షిణ భారతావనిలోనే అతిపెద్దదిగా భావించబడే బ్రహ్మ పుష్కరిణి (కోనేరు )లో మూడు రోజులు పగలు మూడు గంటల నుండి రాత్రి తొమ్మిది వరకు నిర్వహించే కార్యక్రమాలలో స్వాముల ఉత్సవ మూర్తులను ప్రత్యేక ప్రత్యేక నిర్మిత బల్లకట్టుపై ఆశీనుల గావించి, కోనేటి నీటిపై ఐదు ప్రదక్షిణలు గావించడం అనా దీగా క్షేత్రంలో ఆచరిస్తున్న సత్సాంప్రదాయం. హిరణ్య కశిపుని సంహారానంతరం, ఉగ్రనారసింహుని శాంతింప జేసేందుకు బ్రహ్మాది దేవతలు తపో, యజ్ఞ ధ్యానాది సత్కర్మల నొనరించిన నేపథ్యంలో, బ్రహ్మ తన మంత్ర దండంతో ఈ క్షేత్రంలో భూమిన త్రవ్వి కుండమును నిర్మించి, అందలి జలమున స్నానమాడి, శ్రీనృసింహుని గురించి తపమొనరించి, అనుగ్రహం పొంది ఆ దేవదేవుని మందిరాన వసింపుమని వరం పొందడం జరిగిం దని, బ్రహ్మ దేవుడు స్నానమాచరించిన స్థలానికే "బ్రహ్మ పుష్కరిణి", యని పేరు వచ్చినదని పృథు మహారాజుకు నారదమునీం ద్రుడు వివరించి నట్లు నైమిశా రణ్యంలో శౌనకాది మహర్షులకు సూత పౌరాణికులు చెప్పినట్లు స్కంద, బ్రహ్మాండ పురాణ అంతర్గత క్షేత్ర మహాత్మ్యం ప్రాచీన గ్రంథాలు విశదీకరిస్తున్నాయి. సంతాన హీనుడైన లక్ష్మణుడను బోయరాజు, నారద మునీంద్రుని ద్వారా నారసింహ మంత్రో పదేశం గావింపబడి, ఆ మంత్ర జప బల ముచే పుత్ర ప్రాప్తి నొందెనని, అయితే లక్ష్మణునకు ధర్మపురి క్షేత్రంలో నిద్రించిన సమయంలో స్వప్నమందు శ్రీనృసింహుడు దర్శనమిచ్చి బ్రహ్మ పుష్కరిణికి నలు వైపులా సోపానాలు , మధ్య బాగాన వేదికను, శ్వేత వరాహ తీర్థం నుండి కోనేరు లోనికి జలము వచ్చు మార్గమును నిర్మింపుమని ఆజ్ఞాపించెను అని, భగవదా దేశానుసారం, ఆ ఎరుకల రాజు అన్నియూ నిర్మించి, అందులకై అయిన ఖర్చును రాసి పెట్టెనని, ఫలితంగా నృసింహుడు ఆగ్రహించి పుష్కరిణికి రానని ప్రకటించి, తిరిగి లక్ష్మణుని ప్రార్థన పై, ప్రతి సంవత్సరం పాలుణ శుక్ల పూర్ణిమనాడు, విహారార్థం సుముఖుడనై ఏతెంచ గలనని వరమిచ్చినట్లు పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి. ఉదయగిరి సీమను ఏలిన రాయలదండులో కరీంనగరం మండలం లోనికి ప్రవేశించిన జూపల్లి సంతతిలోని వాడగు జూపల్లి ధర్మా రాయుడు , తన నాటికేయున్న బ్రహ్మపుష్కరిణి నలువైపులా సోపానాలను, మధ్యలో వేదికను నిర్మింప జేసెనని, తరువాత శాలివాహన శకం 1566 పార్థివ సంవత్సరంలో (క్రీ.శ.1645 ) చింతల నరుస బోయని కుమారుడగు తిరుమలయ పుష్కరిణి చుట్టూ ప్రాకారం మధ్య వేదికపై భోగ మండపం నిర్మింప జేసి దీపారాధనలతో , ఓడలోన మహోత్సవముతో శ్రీనృసింహుని కొలిచెనని పుష్కరిణిలోని శాసనం ద్వారా తెలుస్తున్నది. ఇంతటి పౌరాణిక, చారిత్రిక నేపథ్యం కలిగిన స్వామివారి కోనేరులో స్థానిక దైవాల తెప్పోత్సవ, డోలోత్సవాల నిర్వహణకై దేవసానం సకల ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నది. ఈఓ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వంలోని అభివృద్ధి కమిటీ సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, సిబ్బంది విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వేలేరు మార్చ్ 23 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా కాజీపేట దర్గాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి వార్షిక పరీక్ష కేంద్రాన్ని , అదే విధంగా కాజీపేట సోమిడి లోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను గురించి పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ బావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఉపసర్పంచ్



**వేలేర్ మార్చ్ 23 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని మృతుని కుటుంబాన్ని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్. ఈ రోజు 13వ వార్డుకు చెందిన అందె దుర్గయ్య మరణించగా సద్దాంహుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారివెంట వేలేరు మాజీ వార్డు మెంబర్ బైరి అనిల్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ యూత్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అందె రాజు, యువనాయకులు జిల్లెలా కుమారస్వామి, కొయ్యడ రాజు, కూరపాట శ్రీకాంత్, మోతె శివప్రసాద్, కృపాసాగర్, శ్రీకాంత్, అజయ్, సన్ని, బన్ని, రాజేష్, రమేష్, సలీంమాలిక్ సోషల్ మీడియా ఇంచార్జ్ వేలేరు మండలం పాల్గొన్నారు.



వేలేరులో కన్నబోయిన నాగరాజు–స్రవంతి మాజీ వార్డ్ మెంబర్ కుమార్తెలు సాహిత్య మరియు సంకీర్తన ల సారీ ఫంక్షన్ లో పాల్గొని వారిని ఆశీర్వదించిన మాజీ కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి పాల్గొన్న రాజు, సంపత్, అనీల్, శ్రీనివాసు, శ్రావణ్, సునీల్, సందీప్ తదితరులు

# 10 కిలోలా గంజాయి పట్టివేత

## జగిత్యాల జిల్లాలో 5 గురి అరెస్ట్




**జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 23 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా రాయికల్, మల్లాపూర్ మండలాల్లో వేరు వేరు ఘటనలలో 10 కిలోల గంజాయితో పాటు ఐదుగురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహింస్తుండగా 25 సంవత్సరాల యువకులు గంజాయి రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.నిందితులు గణేష్, సతీష్, సాగర్, అజయ్, నితిన్ లను అదుపులోకి తీసుకొని వారి వద్ద 10 కిలోల గంజాయి, 5 సెల్ ఫోన్లు, రెండు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వైజాగ్ నుండి గంజాయి స్మగ్లర్లతో స్నేహం చేసి జగిత్యాల జిల్లాలో గంజాయి సరఫరా చేయడానికి వీరు ఒప్పందం కుదుర్చుకొని, గంజాయి రవాణాకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి ఇలాంటి స్మగ్లింగ్లకు పాల్పడవద్దని సూచించారు.

# ముందస్తు హెూళీ సంబురాలు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 23 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని ఆరెపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ముందస్తు హెూళీ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెజ్జంకి నితిన్ కుమార్, ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్, గుగ్గిల సరోజ, దుంపేట చామంతి, శాంతి, కవిత తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో యజ్ఞం, పంచామృత అభిషేకాలు

**ఇబ్రహీంపట్నం మార్చ్ 23 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని అతిపురాతన శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఆలయంలో యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సింహమూర్తిచార్యులు స్వామివారి మూల విరాట్, ఉత్సవమూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు, ఆలయంలోని యజ్ఞమండపంలో స్వామి వారికి హవనం చేసి శాంతి యజ్ఞం ప్రారంభించారు. అనంతరం స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅలయ అర్చకులు మంత్ర రాజం శ్రీనివాస్ చార్యులు, మంత్రరాజం జానకిరామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణా చార్యులు, సాముజి నవిన్ చార్యులు, మంత్రరాజం శ్రీహరి చార్యులు,అలయకమిటీ చైర్మన్ అరె నరేంధర్, కుమ్మరిపెళ్ళి మల్లేష్, దోనికెన మహేందర్, కనపర్తి సురేష్, కట్కం నారాయణ, తులి, శ్రీధర్, రాధారపు ప్రవీణ్, బస మల్లేష్, బర్మ రాజు,గుడ్ల అశోక్, భూక్యా బాపులాల్, శంకర్, జితేందర్, గంగారాం, చిన్న రాజం, రెడ్డి, లస్మన్న భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో బెల్ట్ షాప్ ఓనర్ల దోపిడి

## నిద్రపోతున్న ఎక్సైజ్ అధికారులు




**ఎల్కతుర్తి మార్చ్ 23 (ప్రజామంటలు):** ఎన్నికల కోడ్ వచ్చిన బెల్టు షాపుల యజమానుల అక్రమాలు ఆగడం లేదు గ్రామాల్లో వెలసిన బెల్టు షాపులను కంట్రోల్ చేయాల్సిన ఎక్సేంజ్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. దీనితో గ్రామాల్లోని బెల్టు షాపు యజమానులు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని లిక్కర్ యజమానులు అందిన కాడికి దోచుకుంటున్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి లిక్కర్ మాఫియా అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఎల్కతుర్తి మండల వాసులు కోరుతున్నారు. వైన్స్ షాప్ యజమానులు సిండికేట్ గా మారి మద్యం ప్రియులను నిలువు దోపిడి చేస్తున్నారు. అంతా తెలిసినప్పటికీ ఎక్సైజ్ అధికారులు అమ్యామ్యాలను ఆశపడి బెల్టు షాపులపై గాని లిక్కర్ షాపులపై కూడా చర్య తీసుకోవడం లేదని లిక్కర్ ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్కతుర్తి మండలంలోని ప్రభుత్వం రెండు వైన్ షాపులను కేటాయించింది వైన్ షాపులో యజమానులు సిండికేట్ గా మారారు. ఎమ్మార్పీ కన్నా ఎక్కువ రేట్లకు మద్యం విక్రయించరాదని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎక్సైజ్ అధికారులను వైన్ షాప్ యజమానులు మేనేజ్ చేసుకొని ఒక్కొక్క బాటిల్ పై 80 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామాల్లో కూడా బెల్ట్ షాప్ యజమానులను లిక్కర్ షాప్ సిండికేట్ గ్యాంగ్ రప్పించుకొని ఒక్కొక్క బెల్టు షాప్ ఓనర్ నుండి పదివేల రూపాయల వరకు డిపాజిట్లను తీసుకుంటున్నారని తెలిసింది. ఈ రకంగా మండలం లోని లక్షల రూపాయల మేరకు బెల్టు షాప్ యజమానుల నుండి వసూలు అయినట్లు సమాచారం లిక్కర్ సిండికేట్ గ్యాంగ్ ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని గ్రామాల్లో బెల్ట్ షాప్ యజమానులపై ఉక్కు పాదం మోపుతున్నట్లు తెలిసింది. ఎల్కతుర్తి మండలంలో 17 గ్రామాలు ఉండగా ప్రతి గ్రామాల్లో జనాభాను బట్టి పది నుంచి 15 వరకు బెల్టు షాపులు ఉన్నాయి. ప్రతిరోజు బెల్ట్ షాప్ యజమానులకు లిక్కర్ సిండికేట్ వారే మద్యాన్ని తీసుకొని వెళ్లి డోర్ టు డోర్ సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయించిన మద్యం ధరల కన్నా ఒక్కొక్క బాటిల్ కు 80 రూపాయల చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మండలంలో బెల్టు షాపుల అక్రమాలు సిండికేట్ యజమానుల అవినీతిపై విచారణ జరిపించి మద్యం ప్రియులకు న్యాయం చేయాలని మండల వాసులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా ముందస్తు హెూలీ వేడుకలు




**జగిత్యాల మార్చ్ 23 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శనివారం మధ్యాహ్నం ముందస్తు హెూలీ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయ సిద్ధమైన రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ హెూలీ వేడుకల పండుగను కొనసాగించారు. ఉపాధ్యాయ బృందానికి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల కేరింతలతో పాఠశాల వాతావరణమంతా పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు ఏ. రాజేందర్, ప్రశాసకులు నేరెళ్ల శ్రీనివాస్ చారి, బాబురావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు శుభాకాంక్షలతో కూడిన ఆశీస్సులు అందజేశారు.

# భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే అధికారికంగా జరపాలి




**జగిత్యాల మార్చ్ 23 (ప్రజామంటలు):** పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు శివసాయిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం 23 ఏళ్లకే తన ప్రాణాల్ని నవ్వుతూ వదిలేసిన భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహించాలని, భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలని, నిరుద్యోగ యువత కోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ఏర్పాటు చేయాలని, భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, దేశం కోసం ప్రాణాలర్పించిన వారికి సరయిన గౌరవాన్ని దక్కించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. బాంబులు, పిస్టల్స్ విప్లవం చేయవు విప్లవం అనే కత్తి ఆలోచనల రాయిపై పదును పెడుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్, పట్టణ అధ్యక్షుడు శివసాయిరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాహుల్, నాగరాజ్, అర్చన, కల్యాణి, సుతక్రుని, స్రవంతి, కీర్తన, సంజయ్, వేణు, అక్షయ్ కుమార్, మనోజ్, అబూ, వరుణ్ సయితేజ, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ గా "చుక్క గంగారెడ్డి"

## నియామకపు పత్రం జారీ చేసిన జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ





**జగిత్యాల మార్చ్ 23 (ప్రజామంటలు):** ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం కృషి చేస్తున్న జాతీయ స్థాయి సంస్థ అయిన బహుజన సాహిత్య అకాడమి (బి.ఎస్.ఎ.) సంస్థను విస్తరింపజేసే దిశలో భాగంగా జగిత్యాల జిల్లా అవార్డు సెలక్షన్ కమిటి మెంబర్ గా "చుక్క గంగారెడ్డి" ని నియమిస్తూ సంస్థ జాతీయ అధ్యక్షులు "నల్లా రాధాకృష్ణ" శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. చుక్క గంగారెడ్డి ఆధ్వర్యంలో త్వరలోనే తన పరిధిలోకి వచ్చే అన్ని కమిటీలను ఏర్పాటు చేసి జాతీయ కార్యలయానికి పంపించాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు. సామాజిక పరివర్తన, ఉద్యమ మార్గ దర్శకులు అయినటువంటి భగవాన్ బుద్ధ, మహాత్మ జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షిరామ్ ల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, వారియొక్క సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకు పోవాలని అందులో సూచించారు. ఈ నియామకం రెండు సంవత్సరాల కాలపరిమితి వరకు వర్తిస్తుందని అందులో పేర్కొన్నారు. ప్రముఖ ఉద్యమకారునిగా, సీనియర్ జర్నలిస్ట్ గా, ఆర్టీఐ కార్యకర్తగా, పౌర హక్కుల, మానవ హక్కుల, వినియోగదారుల హక్కుల కార్యకర్తగా, అవినీతి రహిత సమాజ కార్యకర్తగా, సామాజిక కార్యకర్తగా చుక్క గంగారెడ్డి చేస్తున్న సేవలు గుర్తించి జగిత్యాల జిల్లా నుండి అవార్డ్ సెలక్షన్ కమిటీ మెంబర్ గా బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్, గుర్తింపుతో పాటు సేవారత్న నేషనల్ అవార్డ్ ను కూడా చుక్క గంగారెడ్డి అందుకున్న సంగతి తెలిసిందే. చుక్క గంగారెడ్డి కి అందజేసిన నియామకపు పత్రం ప్రతిని జగిత్యాల జిల్లా కలెక్టర్ కు, జిల్లా పోలీస్ అధికారులకు, సాంస్కృతిక శాఖ అధికారులకు అందజేయనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో నల్లా రాధాకృష్ణ సూచించారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



**కొడిమ్యాల మార్చ్ 23 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సంద్రాల పల్లి ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ 94 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతరం ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి మాట్లాడుతూ.... స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ 1931 మార్చి 23 న చనిపోయాడని, దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడని, ఈయన చిన్న తనం లోనే చనిపోయాడని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవదుర్గ అమ్మవారిని దర్శించుకున్న జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



**జగిత్యాల మార్చ్ 23 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామ శివారులోనీ నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సత్సంగ్ కార్యక్రమంలో పాల్గొని అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఆపద అనే పదానికి ఆధారం చూపుతూ ఎవరికి ఏ ఆపద ఉన్న నేనున్న అనే కవితక్క అమ్మ వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. అదేవిధంగా జిల్లా ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొలగాని ప్రేమలత, వొద్ది శ్రీలత, జమున, ఝాన్సి, మాతలు నవదుర్గ సేవాసమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ మండల మొగిలిపేట గ్రామంలో శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ముందస్తు హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కవిత అరెస్ట్‌పై కెసిఆర్ ఎందుకు స్పందించలేదు





**కవిత అరెస్ట్‌కు తెలంగాణకు సంబంధం ఏమిటి**

**కేజ్రీవాల్ అరెస్ట్ చీకటి రోజు ఎలా అవుతుంది**

**ఢిల్లీ అవినీతి ఊడలు తెలంగాణ దాకా పాకాయి**

**అరెస్ట్‌లతో బిజెపికి ఏం సంబంధమో చెప్పాలి**

**కెసిఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**

**హైదరాబాద్‌లో ప్రతి ఒక్కరూ ఓటేయాలని పిలుపు**

**దొంగలను ఎదిరించిన తల్లీ కూతుళ్లకు కేంద్రమంత్రి అభినందన**

**హైదరాబాద్, మార్చి 23 (ప్రజా మంటలు):** తప్పు చేసిన వారిని అరెస్టు చేస్తే కక్ష సాధింపు ఎలా అవుతుందో కేసీఆర్ సమాధానం చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కవిత అరెస్ట్‌కు తెలంగాణకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. శనివారం నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు పలుమార్లు నోటీసులు ఇచ్చినా.. సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారన్నారు. దిల్లీ లిక్కర్ స్కామ్‌లో సాక్ష్యాలు ఉన్నాయి. ఈ కేసులో తమ కుటుంబానికి, దిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సంబంధం లేదని కేసీఆర్ చెప్పగలరా అని ప్రశ్నించారు. మద్యం పాలసీలో దిల్లీలోని ఆప్ ప్రభుత్వం అవకతవకలు చేసింది. దిల్లీలో తీగ లాగితే తెలంగాణలో దొరికింది. కేజ్రీవాల్, కవిత అరెస్టును దేశమంతా సమర్థిస్తోంది. ఈ కేసుకు సంబంధించి కేసీఆర్‌తో చర్చకు మేం సిద్ధం. అక్రమాలను ఆధారాలతో సహా నిరూపిస్తా. కేజ్రీవాల్ తప్పు లేదని కేసీఆర్ నిరూపించగలరా అని నిలదీసారు. కవిత అరెస్టుకు తెలంగాణ రాజకీయాలకు సంబంధం లేదని అన్నారు. కేజ్రీవాల్ అరెస్టును ఖండించిన కేసీఆర్.. కవిత అరెస్టుపై ఎందుకు స్పందించలేదన్నారు. కవిత అరెస్టు విషయంలో కేసీఆర్ మౌనానికి కారణమేంటో ప్రజలకు చెప్పాలి. కాళేశ్వరం అవినీతిపై దమ్ముంటే సీఎం రేవంత్‌రెడ్డి సీబీఐ విచారణ జరిపించాలన్నారు. తెలంగాణలోని 17పార్లమెంట్ స్థానాల్లో భాజపా ఒంటరిగానే పోటీ చేస్తుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా మాజీ సీఎం కేసీఆర్‌కు ఓ సూటి ప్రశ్న సంధించారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఖండించిన కేసీఆర్.. కూతురు కవిత అరెస్ట్‌పై ఎందుకు స్పందించలేదని నిలదీశారు. కవిత అరెస్ట్ విషయంలో కేసీఆర్ మౌనానికి గల కారణమేంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మార్పులో కవిత ప్రమేయం ఉందని ఈడీ చెప్తోందని, అందుకే ఆమెను అరెస్ట్ చేయడం జరిగిందని చెప్పారు. కవిత అరెస్ట్‌తో బీజేపీకి గానీ, కేంద్ర ప్రభుత్వానికి గానీ ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. లిక్కర్ పాలసీని మార్చినందుకు ఆప్ ఆద్మీ పార్టీకి నిధులు సమకూరాయని చెప్పిన కిషన్ రెడ్డి.. కవిత అరెస్ట్‌పై బీఆర్ఎస్ అవాస్తవాలను ఖండించారు. అవినీతి చేసిన ముఖ్యమంత్రిని అరెస్ట్ చేస్తే.. బ్లాక్ డే ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇందుకు కేసీఆర్ సమాధానం చెప్పాలని అడిగారు. కుటుంబ రాజకీయాలు, వారసులు ప్రజాప్రతినిధులు అవటం కూడా బ్లాక్ డేనేనా? అని ప్రశ్నించారు. తెలంగాణలో దోచుకున్నట్లు.. కేసీఆర్ కుటుంబం ఢిల్లీలో కూడా దోచుకుందని సంచలన ఆరోపణలు గుప్పించారు. కవిత అరెస్ట్‌తో తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదని.. ఆమె అరెస్ట్‌తో తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పు రాదని తేల్చి చెప్పారు. తెలంగాణలో లిక్కర్ అమ్మకాలపై రాహుల్ గాంధీ టాక్స్ వేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**తెలంగాణలో తీగ లాగితే ఢిల్లీలో డొంక కదులుతోందని..**

తెలంగాణ లిక్కర్ పాలసీలనే ఢిల్లీ ప్రభుత్వం అనుసరించిందని తెలిపారు. అభ్యర్థి ఎవరైనా సికింద్రాబాద్ పార్లమెంట్‌లో గెలుపు తనదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన దృష్టి ప్రచారంపైనే ఉందని, అభ్యర్థి ఎవరైనా తనకు భయం లేదని అన్నారు. సికింద్రాబాద్ సహా.. అన్ని లోక్‌సభ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని నమ్మకం వెలిబుచ్చారు. బీఆర్ఎస్ అవసరం తెలంగాణకు లేదని.. తమకు కాంగ్రెస్ పార్టీతోనే పోటీ అని పేర్కొన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మే 13వ తేదీన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓటింగ్ సమయంలో హైదరాబాద్ నగరంలో ఏ ఎన్నిక వచ్చిన 40శాతం మించి పోలింగ్ జరగడం లేదని చెప్పారు. ఈ సారి ఎంపీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఓటింగ్ శాతం పెరగాలని కోరారు. సౌకర్యాలు లేవని ప్రతీ ఒక్కరూ విమర్శిస్తారని.. కానీ ఓటు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. విమర్శించడానికి ఎంత హక్కు ఉందో ఓటు వేసే బాధ్యత కూడా అంతే ఉందని గుర్తించాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ కుటుంబ సభ్యులతో చర్చించి అభివృద్ధి చేసే నేతలకు ఓటువేయాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాకిస్తాన్ వాళ్లకు ఆడిందే ఆట, పాడిందే పాటగా మారిందని విమర్శించారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా పాకిస్తాన్‌కి సంబంధించిన ఐఎస్ఐ ఉగ్రవాదులు దేశంలో చొరబడకుండా ప్రధానమంత్రి నరేంద్రమోదీ చర్యలు తీసుకున్నారని వివరించారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపి.. ఆ దేశంలో చిక్కుకున్న 25 వేల మంది భారతీయులను స్వదేశానికి మోదీ తీసుకొచ్చారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎలా ఉంది.. మోదీ హయాంలో దేశం ఎలా ఉందో తేడా చూసి లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయాలని కిషన్ రెడ్డి కోరారు. ఇదిలావుంటే బేగంపేటలోని ఓ ఇంట్లో చోరీకి వచ్చిన దుండగులను చాకచక్యంగా తరిమేసిన ఘటన సమాజానికి స్ఫూర్తిదాయకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జైన్ కాలనీలో దోపిడికీ ప్రయత్నించిన దొంగలతో తెగువ చూపి పోరాడిన తల్లికూతుళ్లని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభినందించారు. ఈ ఘటనలో ధైర్య సాహసాలు ప్రదర్శించిన అమిత, భవి లకు కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రశంసా పత్రాలను అందజేశారు. తుపాకీతో బెదిరించి దోపిడీకి యత్నించిన దొంగలను అడ్డుకొని వారిని ప్రతిఘటించి పోరాడిన తల్లి కూతుర్లు మహిళలకు ఆదర్శప్రాయమని అన్నారు. ప్రతి మహిళ విపత్కర సమయాలలో ఆత్మ రక్షణ నిమిత్తం ఎదుర్కొనేందుకు యుద్ధ కళలను నేర్చుకోవాలని సూచించారు. నారి శక్తి అంటే ఏంటో తల్లి కూతుర్లు నిరూపించారని ఆయన వారిని పొగిడారు. విద్యాసంస్థలలో చిన్ననాటి నుండి విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పించే విధంగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

## హుక్కా సెంటర్‌పై దాడి..ఒకరి అరెస్ట్

**హైదరాబాద్, మార్చి 23 (ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల హుక్కా నిషేధించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో పోలీసులు హుక్కా సెంటర్లు నిర్వహించినా, హుక్కా పరికరాలు అమ్మినా సమాచారం వచ్చినా దాడులు చేస్తున్నారు. ఫర్గెట్ మీ నాట్ కేఫ్ అనే పేరుతో హుక్కా సెంటర్ నడుపుతున్న ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగిని అరెస్ట్ చేశారు. మాదాపూర్ లోని దుర్గంచెరువు ప్రాంతంలో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీం పోలీసులు పలు హొటళ్లో, బారుల్లో రైడ్స్ చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుపుతున్న ఫర్గెట్ మీ నాట్ కేఫ్ పేరుతో హుక్కా సెంటర్ నిర్వహిస్తున్న యజమాని అభినవ్ రెడ్డితో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఓనర్ పాట్నర్ తొట్టి ఆజం పరారీలో ఉన్నాడు. హుక్కా ఫ్లేవర్డ్- పెట్టెలు, 10 హుక్కా పార్ట్స్, మూడు సెల్ ఫోన్స్ నిందితులను దగ్గర నుంచి స్వాధీనం చేసుకున్నారు.

## టెట్ ఫీజుల పెంపు సరికాదు

**సిఎం రేవంత్‌కు లేఖ రాసిన బాల్క సుమన్**

**హైదరాబాద్, మార్చి 23 (ప్రజా మంటలు):** టెట్ ఫీజు పెంపు సరికాదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఈ మేరకు శనివారం సీఎం రేవంత్‌రెడ్డికి సుమన్ లేఖ రాశారు. టెట్ -2024 పరీక్ష ఫీజులను విద్యాశాఖ భారీగా పెంచిందని.. గత ప్రభుత్వంలో ఒక పేపర్ రాస్తే రూ.200ల ఫీజు, రెండోసారి రాసిన వారికి రూ.300 ఫీజు మాత్రమే వసూలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, త్వరలో జరగబోయే టెట్ పరీక్ష ఫీజు పేపర్‌కు రూ.1,000.. రెండు పేపర్లకు రూ.2వేలకు పెంచడం సరికాదన్నారు. పెంచిన ఫీజులతో నిరుపేద, మధ్యతరగతి అభ్యర్థులపై చాలా భారం పడుతుందన్నారు. కేవలం 11 జిల్లా కేంద్రాల్లోనే టెట్ పరీక్ష ఉంటుందని ప్రకటించారు. దాంతో మిగతా జిల్లాల అభ్యర్థులు ఇబ్బంది పడతారన్నారు. దూరభారంతో పాటు ఆర్థికంగా భారపడుతుందన్నారు. మొత్తం 33జిల్లా కేంద్రాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగలరని డిమాండ్ చేశారు. 7లక్షల మంది నిరుద్యోగుల సమస్యను అర్థం చేసుకొని పెంచిన ఫీజులను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.

## చదువు మానేసి గంజాయి వ్యాపారం

**ముఠాగా ఏర్పడ్డ ఐదుగురు యువకులు**

**జగిత్యాల ఘటనలో వివరాలు వెల్లడించిన ఎస్పీ**

**జగిత్యాల,మార్చి23 (ప్రజా మంటలు):** చదువు మానేసి గంజాయి వ్యాపారం చేసేందుకు ముఠాగా ఏర్పడ్డ ఐదుగురు యువకులు వ్యవహారంపై జగిత్యాల ఘటనలో వివరాలు వెల్లడించారు. జగిత్యాలలో తీవ్ర కలకలం సృష్టించిన డ్రగ్స్ కేసులో తాజాగా మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 10వ తరగతి విద్యార్థినులు గంజాయికి బానిసవ్వడం చూసి నివ్వెరపోయిన పోలీసులు.. వెంటనే విచారణ చేపట్టి, నిందితులను పట్టుకున్నారు. ఐదుగురు సభ్యులతో కూడిన ముఠాని అరెస్టు చేశారు. వీళ్లందరు చదువు మానేసి.. గంజాయి విక్రయిస్తున్నారని తెలిసింది. విశాఖపట్నం నుంచి గంజాయి తీసుకొచ్చి.. జగిత్యాలలో చిన్న ప్యాకెట్స్ రూపంలో అమ్ముతున్నట్టు వెల్లడైంది. ఈ విషయాలను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మీడియాకు వెల్లడించారు. జగిత్యాలలో ఈ గంజాయి ముఠాని అరెస్టు చేశామని తెలిపారు. ఇదిలావుండగా.. ఓ విద్యార్థిని తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో జగిత్యాలలో డ్రగ్స్ బాగోతం బయటపడింది. తన కూతురి ప్రవర్తనలో తేడా రావడంతో.. గంజాయికి బానిసైందన్న విషయం తెలుసుకొని, ఆయన పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టగా.. షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం 10 మంది విద్యార్థినులు గంజాయికి బానిసైనట్లు తేలింది. దీని వెనుక ఓ సెక్స్ రాకెట్ ముఠా ఉందని.. ఆ బాలికల్ని రేవ్ పార్టీలకు కూడా పంపేవారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే.. మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి, ఎట్టకేలకు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా డ్రగ్స్ వ్యాపారం ఎక్కడిదాకా వ్యాపించి ఉంది? అనే కోణాల్లో విచారిస్తున్నారు.

# పెట్రో ధరలకు విరుగుడు ఎలక్ట్రిక్ వాహనాలు

**తయారీదారులను ప్రోత్సహించనున్న ప్రభుత్వం**

**విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటే అసలు సమస్య**

**న్యూఢిల్లీ, మార్చి 23 (ప్రజా మంటలు):** ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నపెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడింది. ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగగనుంది. ఇక చమురు ధరలు పెరిగిపోతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి. ఇక రానున్న





రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో ఎలక్ట్రిక్ వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేస్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోమీటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హేవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో 138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు. అలాగే ధరల భయం కూడా ఉండదు.

# ఆధార్ అడ్రస్ మారితే అన్నింట్లోనూ మార్పు

**డిజిలాకర్‌లో మార్పులపై కేంద్రం ఆలోచన**

**న్యూఢిల్లీ, మార్చి 23 (ప్రజా మంటలు):** ఆధార్‌లో చిరునామాను మారిస్తే అన్ని పత్రాల్లోనూ ఆటోమేటిక్‌గా మారిపోయే వెసులుబాటును కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. ఇందుకు అనుగుణంగా డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ఇది అందుబాటులోకి వస్తే ఒక్క ఆధార్‌లో మార్చుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. మారిన చిరునామాను ఆధార్‌లో అప్‌డేట్ చేస్తే సరిపోతుంది. దీంతో పాన్‌కార్డు, ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు వంటి అన్ని పత్రాల్లోనూ చిరునామా దానంతట అదే మారేలా డిజిలాకర్‌ను సులభతరం చేసేందుకు యుఐడిఎఐ యత్నిస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల సహకారంతో దీన్ని సాకారం చేయనుంది. ఆధార్ కార్డులో చిరునామా మారితే డిజిలాకర్‌లో స్టోర్ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌లోనూ చిరునామా మారేలా ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతో చర్చలు ఆరంభించింది. ఆదాయ పన్ను శాఖ సహకారంతో పాన్ కార్డులోనూ ఇలాంటి మార్పులకు వీలు కల్పించటంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆధార్‌కార్డులో చిరునామా మారితే మిగతా పత్రాల్లో వివరాలను విడివిడిగా అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు- డ్రైవింగ్ లైసెన్స్‌లో చిరునామాను మార్చుకోవాలంటే కేంద్రీకతత పోర్టల్‌లో విడిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపి, రవాణా శాఖ కార్యాలయ అధికారులకు సమర్పించాల్సి వుంటుంది. అయితే ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఇటువంటి ఇబ్బందులు వుండవని యుఐడిఎఐ వెల్లడిస్తోంది. దీంతో అన్ని పత్రాల్లోనూ మార్చేందుకు వేర్వేరు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

# నిజాయితీ చాటుకున్న వృద్ధుడు

**పోగొట్టుకున్న గొలుసును అందచేత**

**అందరూ అభినందిస్తుండగానే**

**గుండెపోటుతో మృతి**

**హైదరాబాద్,మార్చి23 (ప్రజా మంటలు):** ఆటోలో ఓ మహిళ పారేసుకున్న గొలుసును పోలీస్ స్టేషన్‌లో ఆమెకు అప్పగించిన ఓ వృద్ధుడు తరవాత కుప్పకూలి మరణించాడు. ఆ వృద్ధుడి నిజాయతీని మెచ్చుకుంటూ పోలీసులు, బాధితులు అభినందనలు చెబుతుండగానే అతడు కుప్పకూలి పోయాడు. ఆస్పత్రికి తరలించగా గుండెపోటుతో చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. షాహినాథ్‌గంజ్ సౌత్, వెస్ట్ డీసీపీ ఉదయ్ కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లకుంటకు చెందిన మేఘన హైకోర్టులో ఉద్యోగి. ఆటో బుక్‌చేసుకుని శుక్రవారం విధులకు వెళ్లారు. ఆటోదిగిన కొద్దిసేపటి తర్వాత మెడలోని 12 గ్రాముల బంగారు గొలుసు లేదని గుర్తించి, ఆటోలోనే పడిపోయి ఉండవచ్చునని ఫోన్‌ద్వారా భర్తకు సమాచారం అందించింది. బేగంబజార్‌కు చెందిన గోవింద్ రామ్ సోని (70)తో పాటు మరో ఇద్దరు మహిళలు అదే ఆటో ఎక్కారు. ఆటోలో బంగారు గొలుసును గమనించిన గోవింద్.. ఇది ఎవరిదని డ్రైవర్‌ను అడిగాడు. ఇంతకు ముందు ఆటోఎక్కిన మహిళదై ఉండొచ్చుని డ్రైవర్ తెలిపాడు. డ్రైవర్‌కు గోవింద్‌రామ్ సోని తన ఫోన్ నంబర్ ఇచ్చి, ఆ గొలుసును తన వద్దే ఉంచుకున్నాడు. బాధితురాలు ఫోన్ చేస్తే తన నంబర్ ఇవ్వాలని చెప్పాడు. కొద్దిసేపటి తర్వాత మేఘన భర్త ఆటోడ్రైవర్‌కు ఫోన్ చేసి, గొలుసు గురించి వాకబు చేశాడు. మేఘన భర్తకు గోవింద్ రామ్ సోని నంబర్ ఇచ్చాడు. దీంతో మేఘన భర్త అతడికి ఫోన్ చేసి గొలుసు ఇవ్వాలని కోరగా, షాహినాథ్‌గంజ్ పోలీసుల సమక్షంలోనే అందజేస్తానని చెప్పాడు. భర్తతో కలిసి మేఘన పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. గోవింద్ రామ్ సోని కూడా వచ్చారు. పోలీసులు గొలుసును మేఘనకు అందజేశారు. అనంతరం గోవింద్ రామ్ సోని నిజాయితీని ఇన్‌స్పెక్టర్ ఎల్.బాలు చౌహాన్, బాధితురాలు అభినందించారు. ఆ ఆనందంలో ఉన్న గోవింద్ రామ్ సోని పోలీస్ స్టేషన్‌లోనే గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి చనిపోయాడని నిర్ధారించారు. గోవింద్ రామ్ సోని కుమారుడు గోపాల్ సోని ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. గోవింద్ రామ్ సోని స్టేషన్‌లో గుండెపోటుతో కుప్పకూలిన దృశ్యాలను చూసి అతడి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబసభ్యులకు అందజేశారు.

## గంజాయి అమ్ముతున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

**మాటు వేసి పట్టుకున్న పోలీసులు**

**హైదరాబాద్, మార్చి 23 (ప్రజా మంటలు):** హైదరాబాద్‌లో గంజాయి అమ్ముతున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 55 వేల విలువ చేసే 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మాదాపూర్ ఏరియాలో గంజాయి అమ్ముతున్నట్టు సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు రైడ్ చేశారు. మాదాపూర్ ఖాన్ మెట్ లోని శ్రీకర కొలీవ్ హాస్పిటల్ లో నెట్వర్క్ ఇంజనీర్ గా పని చేసే యాపుగంటి ఫణి కిరణ్ అనే వ్యక్తి నుంచి 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఫణిపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఫణికుమార్ ఏపీ రాష్ట్రం రావులపాలెంకు చెందినవాడని తెలిసింది. ఆరు నెలల క్రితం హైదరాబాద్‌కు వచ్చి మాదాపూర్ పీఎస్ పరిధిలోని ఖానామెట్‌లోని ప్రయివేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. గతంలో ఆదిబట్ల పీఎస్ పరిధిలో ఎన్డీపీఎస్ కేసులోఅరెస్ట్ అయ్యాడు.

## పొన్నంను బర్తరఫ్ చేయాలి

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్**

**హుజూరాబాద్,మార్చి 23 (ప్రజా మంటలు):** మంత్రి పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫైరయ్యారు. సమస్యలపై ప్రజలు ఫోన్ చేస్తే కూడా ఇష్టానుసారం మాట్లాడుతున్నాడని.. ఆరు గ్యారెంటీలకు తోడుగా ఆయన బూతులను ఏడో గ్యారెంటీగా ఇస్తున్నాడని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నారని.. ఆయనను అవేశం స్టార్ గా మారరని ఎద్దేవా చేశారు. కల్యాణలక్ష్మీ చెక్కులు తనతో పంపిణీ చేయవద్దని పొన్నం ఎమ్మార్వోలతో మాట్లాడిన ఆడియోలు బయటకు వచ్చాయని.. అలాంటి మాటలు సిగ్గు చేటని విమర్శించారు. ఆర్డీవోపై చర్యలు తీసుకుంటే మంత్రి పొన్నంపై కూడా చర్యలు తీసుకుని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో, ఎమ్మార్వోలకు తన నుండి ఒక్క ఫోన్ కాల్ వచ్చినట్లు ఉన్నా.. తాను ఎలాంటి ఛాలెంజ్ కైనా సిద్ధమని కౌశిక్ సవాల్ విసిరారు. ఈ ఆవేశం స్టార్ కు మంత్రి పదవి కుక్కకి బొక్క దొరికినట్టుగా ఉందన్నారు. దానం నాగేందర్ పార్టీ మారడంపై స్పీకర్ ఫిర్యాదు చేశామని.. అయినా, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్ ని ప్రకటించారని అన్నారు. ఇప్పటికైనా దానం నాగేందర్ పై చర్యలు తీసుకోవాలని స్పీకర్ ను కోరుతున్నట్లు పాడి కౌశిక్ రెడ్డి చెప్పారు.



## ఆ విషయంలో ధోనికి సిగ్గెక్కువ: సచిన్

భారత క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఐపీఎల్ 17వ సీజన్ ఎట్టకేలకి మొదలైంది. శుక్రవారం మొదలైన ఐపీఎల్ 17వ సీజన్ లో భాగంగా మొదటి మ్యాచ్ చపాక్ స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజ్ బెంగుళూరు, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరగగా చెన్నై సూపర్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడు ముస్తఫిజూర్ రెహమాన్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నాడు. అలాగే చెన్నై సూపర్ కింగ్స్ కొత్త కెప్టెన్ రుతురాజు గైక్వాడ్ తన తొలి కెప్టెన్సీ విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. ఇది ఇలా ఉండగా మ్యాచ్ కు ముందు సచిన్ టెండూల్కర్ ఐపీఎల్ మ్యాచ్ నిర్వాహకులతో మాట్లాడుతున్న సమయంలో ఎంఎస్ ధోని గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలిపాడు. ఐపీఎల్ మ్యాచ్ మొదలు కావడానికి ముందు సచిన్ టెండూల్కర్ జియో సినిమాలో నిర్వహిస్తున్న డిస్కషన్ లో పాల్గొన్నారు. ఈ తరుణంలో ఎంఎస్ ధోని పై సచిన్ కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. ఎంఎస్ ధోని తన తొలి రోజులో చాలా సిగ్గుపడేవాడని.., అతను తొలినాళ్లలో తనతో ఎక్కువగా మాట్లాడేవాడు అంటూ సచిన్ చెప్పుకొచ్చాడు. ఇక కొన్నిసార్లు అయితే ధోని తన బోర్డింగ్ పాస్ ఇతర క్రికెటర్లకు ఇచ్చేవాడని., దాంతో ధోని తన పక్కన కూర్చోలేదంటూ సచిన్ చెప్పుకొచ్చాడు. అయితే ఈ విషయంపై సచిన్ టెండూల్కర్ కు చాలా మంది ఆడవాళ్లు చెప్పారంట. ధోని మీ పక్కన సీట్ పొందుతాడు కానీ., ఇతర ఆటగాళ్లకు అతని బోర్డింగ్ పాస్లు ఇచ్చి వేరే చోట కూర్చుంటాడు అంటూ చెప్పేవారట. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే ధోని కెప్టెన్సీ నుండి వైదొలగడాన్ని భారత దిగ్గజ ఓపెనింగ్ బ్యాట్స్మెన్ వీరేంద్ర సెహ్వాగ్ ధోని నిర్ణయాన్ని సమర్థించాడు.

## ఐపీఎల్‌లో కోహ్లీ అరుదైన రికార్డు..



ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ అరుదైన రికార్డు నెలకొల్పాడు. టీ-20ల్లో 12 వేల పరుగులు చేసిన తొలి ఇండియన్ క్రికెటర్‌గా నిలిచాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన ఆరో క్రికెటర్ కోహ్లీ.. టీ-20 ఫార్మాట్‌లో ఇంత వరకూ 376 మ్యాచ్‌లు ఆడాడు కోహ్లీ.. ఇందులో 8 సెంచరీలు, 91 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కాగా, ఐపీఎల్ 2024 సీజన్లో చెన్నై బోణీ కొట్టింది. బెంగళూరుపై ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 174 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై%ెూ% కేవలం 4 వికెట్లు కోల్పోయి%ెూ%. 18.4 ఓవర్లలో లక్ష్యాన్ని చేధించింది. ఐపీఎల్‌లో తొలి సారిగా ఆడుతున్న చెన్నై ఆటగాడు రచిన్ రవీంద్ర చెలరేగాడు. 15 బంతుల్లో 3 సిక్సులు, 3 ఫోర్లతో 37 పరుగులు చేశాడు. అలాగే, శివమ్ దూబే 27 బంతుల్లో 34 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. చెన్నై కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన రుతురాజ్ గైక్వాడ్ 15 పరుగులు మాత్రమే చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లలో గ్రీన్ రెండు వికెట్లు తీయగా, యశ్ దయాల్, కర్ణ్ శర్మ తలో వికెట్ చేశారు. ముందుగా బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 78 పరుగులకే కీలక వికెట్లను కోల్పోయింది. పీకల్లోతు కష్టాల్లో ఉన్న జట్టును అనుజ్, కార్తీక్‌ల జోడీ ఆదుకుంది. ఆరో వికెట్‌కు 95 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అనుజ్ రావత్ 25 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 48 పరుగులతో రాణించాడు. దినేశ్ కార్తీక్ 26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీ 21 పరుగులతో రాణించాడు. 20 ఓవర్లు ముగిసే సరికి 6 వికెట్లు నష్టానికి 173 పరుగులు చేసింది బెంగళూరు. చెన్నై బౌలర్లలో ముస్తఫిజర్ రెహ్మాన్ 4 వికెట్లు తీయగా, దీపక్ చాహర్ ఒక వికెట్ తీశాడు. అయితే, ఐపీఎల్ లో క్రిస్ గేల్, షోయబ్ మాలిక్ మరియు కీరన్ పొలార్డ్ వంటి దిగ్గజాలను అధిగమించి టీ20ల్లో 12,000 పరుగులు చేసిన తొలి భారతీయుడిగా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. శుక్రవారం చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ మరియు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 ప్రారంభ పోరులో కోహ్లీ ఈ ఫీట్ సాధించాడు. ఇక, రోహిత్ శర్మ 426 మ్యాచ్‌ల్లో 11156 పరుగులతో.. 329 మ్యాచ్‌ల్లో 9645 పరుగులు చేసిన శిఖర్ ధావన్ తర్వాతి స్థానంలో ఉన్నారు.

## కోహ్లీ కోసం ఇండియాకొస్తున్న అనుష్క



ఐపీఎల్ 2024 మ్యాచులు క్రికెట్ అభిమానుల్లో ఎక్కడాలేని జోష్ నింపుతోంది. మొదటి మ్యాచ్ లో బెంగళూరు, చెన్నై తలపడటంతో అభిమానులకు మంచి కిక్ ఇచ్చినట్టయింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒడిపోయినా మ్యాచ్‌ని అభిమానులు ఎంజాయ్ చేశారు. ఇక మొదటి ఐపీఎల్ మ్యాచ్ లోనే కోహ్లీ సరికొత్త రికార్డును క్రియేట్ చేశాడు. అయితే కోహ్లీని ఉత్సాహపరిచేందుకు అతని భార్య, నటి అనుష్క శర్మ గత కొంతకాలంగా స్టేడియంలో కనిపించలేదు. అయితే అనుష్క, విరాట్‌లకు గత నెలలో మగబిడ్డ జన్మించిన విషయం తెలిసిందే. కుమారుడికి అకాయ్ పెట్టి, అందుకు సంబంధించిన వార్తను అభిమానులతో షేర్ చేసుకున్నారు. అయితే ప్రస్తుతం అకాయ్‌తో కలిసి అనుష్క లండన్‌లో ఉండగా, గత వారం విరాట్ ఐపీఎల్ కోసం భారత్‌కు తిరిగి వచ్చాడు. అయితే ఐపిఎల్ లేదా మరేదైనా మ్యాచ్ కావచ్చు. విరాట్ కోహ్లీకి మద్దతుగా అనుష్క శర్మ తరచుగా స్టేడియంలో కనిపిస్తుంది. వారిద్దరి అందమైన క్షణాలు, వీడియోలు చాలా వైరల్ అవుతూ అభిమానులను ఫిదా చేస్తుంటాయి. అయితే ఈసారి అనుష్క ఇంకా ఐపీఎల్‌కు రాలేదు. పుట్టిన బిడ్డను చూసుకుంటూ లండన్‌లోనే ఉండిపోయింది. కానీ కొన్ని రిపోర్టుల ప్రకారం.. మరికొద్ది రోజుల్లో అనుష్క ఇండియాకు తిరిగి వస్తుందని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. త్వరలో ఆమె ఇండియాకు వస్తుందని, %=జదీ% మ్యాచ్‌ల్లో విరాట్‌ను ఎంకరేజ్ చేస్తుందని టాక్. కొడుకు నెలన్నర నెలలు నిండిన తర్వాత అనుష్క ప్రయాణం సులువవుతుంది. ప్రస్తుతం అనుష్క తనతో పాటు అకాయ్ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. మరికొద్ది రోజుల్లో ఆమె భారత్‌కు తిరిగి రావచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆమెను స్టేడియంలో చూసేందుకు అభిమానులు కూడా ఉత్సాహంగా ఉన్నారు.ఇక అనుష్క శర్మ చివరిసారిగా 2018 చిత్రం జీరోలో కనిపించింది. షారుఖ్ ఖాన్, కత్రినా కైఫ్‌లతో పాటు, వారిద్దరూ ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ తర్వాత అనుష్క బుల్లితెరకు దూరంగా ఉంది. ఇతర ముఖ్యమైన ప్రాజెక్టులు ఏవీ ఒప్పుకోలేదు. కానీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన ఆర్ట్ చిత్రంలో అతిథి పాత్రతో ఆకట్టుకుంది. అయితే ప్రస్తుతం ఆమె తల్లి బాధ్యతను నిర్వర్తిస్తోంది.

## రీఎంట్రీలో నిరాశపర్చిన రిషబ్ పంత్

ఐపీఎల్ 17వ ఎడిషన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పంజాబ్ ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుని ఢిల్లీ క్యాపిటల్స్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అయితే పంజాబ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో మధ్య ఓవర్లలో ఢిల్లీ బ్యాటర్లు తడబాటుకు గురయ్యారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. కాగా రోడ్డు ప్రమాదం కారణంగా కొన్ని నెలల పాటు క్రికెట్ కు దూరంగా ఉన్న రిషబ్ పంత్ రీ ఎంట్రీ మ్యాచ్ లో నిరాశపర్చాడు. 13 బంతుల్లో 2 ఫోర్ల సహాయంతో 18 పరుగులు చేసి ఔటయ్యాడు. అంతకు ముందు మిచెల్ మార్ష్, డేవిడ్ వార్నర్ జోడీ శుభారంభం చేసింది. మూడు ఓవర్లలో వీరిద్దరూ 39 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కానీ నాలుగో ఓవర్‌లో మిచెల్ మార్ష్ వికెట్ పడింది. ఆ తర్వాత డేవిడ్ వార్నర్, షాయ్ హోప్ కలిశారు. వీరిద్దరూ 33 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే ఈ జోడీని బద్దలు కొట్టడంలో హర్షల్ పటేల్ సక్సెస్ అయ్యాడు. డేవిడ్ వార్నర్‌ను పెవిలియన్ కు పంపాడు. ఆ



తర్వాత అందరి కోసం ఎదురు చూస్తున్న రిషబ్ పంత్ కేవలం 12 బంతులు ఎదుర్కొని 2 ఫోర్ల సాయంతో 18 పరుగులు చేశాడు. కానీ ఆ తర్వాత హర్షల్ పటేల్ బౌలింగ్ లో వెనుదిరిగాడు. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ పవర్ ప్లేలో 7 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 68 పరుగులు చేసింది. పంజాబ్ కింగ్స్ తరఫున హర్షల్ పటేల్ చక్కటి బౌలింగ్ చేశాడు. హర్‌ప్రీత్ బ్రార్, కగిసో రబద, అర్ష్‌దీప్ సింగ్ 1-1తో చెలరేగగా, హర్షల్ 2 వికెట్లు తీశాడు. పంజాబ్ కింగ్స్ తరఫున హర్షల్ పటేల్ మూడు ఓవర్లు బాగా బౌలింగ్ చేశాడు. కానీ చివరి ఓవర్లో అభిషేక్ పోరెల్ పంజాబ్ బౌలర్లను కడిగిపారేశాడు. చివరి ఓవర్‌లో ఏకంగా 25 పరుగులు వచ్చాయి. అభిషేక్ పోరెల్ 10 బంతుల్లో 32 పరుగులు చేశాడు.

## ఎందరికో మార్గదర్శకుడు చిరంజీవి

### అభినందనలు తెలిపిన అల్లు అరవింద్



సౌత్ ఇండియా ఫిలిం ఫెస్టివల్ హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. అగ్ర కథానాయకుడు చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేశారు. చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చినందుకుగాను సినీ ప్రముఖులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. చిరు గురించి నిర్మాత అల్లు అరవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ కుటుంబం నుంచి ఎంతోమంది ఇండస్ట్రీలోకి అడుగుపెట్టేందుకు బాట వేసింది ఆయనేనన్నారు. 'పవన్‌కల్యాణ్ నుంచి అల్లు శిరీష్ వరకూ.. అందరూ ఆయన వేసిన బాటలో నడుస్తూ సినీ పరిశ్రమలో కెరీర్ నిర్మించుకున్నారు. అంత పెద్ద రహదారి వేశారాయన అని అన్నారు. ఎంతో మంది యువ నటీనటులకు ఆయన స్ఫూర్తిగా నిలిచారన్నారు. చిరంజీవి సినీ కెరీర్, ఆయన ఎదుర్కొన్న సవాళ్లపైనా మాట్లాడారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, ఆహా సంస్థలు సంయుక్తంగా సౌత్ ఇండియా ఫిలిం ఫెస్టివల్‌ని నిర్వహించాయి. శుక్రవారం ఉదయం జరిగిన చర్చా కార్యక్రమాల్లో సినీ ప్రముఖులు, విమర్శకులు, విశ్లేషకులు పాల్గొన్నారు. నిర్మాత స్వప్న దత్, ఎస్‌కేఎన్, సుస్మితా కొణిదెల, ఆనంద్ దేవరకొండ తదితరులు పాల్గొని.. తమ తదుపరి చిత్రాల విశేషాలు పంచుకున్నారు. సినీ రంగంలో వస్తోన్న మార్పులపై అభిప్రాయాలు తెలియజేశారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో యువ నటీనటులు సందడి చేశారు. తేజ సజ్జా డ్యాన్స్‌తో అలరించారు.

## 90ఏళ్లు పూర్తి చేసుకున్న చిత్ర పరిశ్రమ

### మలేషియా వేదికగా వేడుకలు: మంచు



తెలుగు చలన చిత్ర పరిశ్రమ 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. ఈ వేడుకల ద్వారా ఫండ్ రైజ్ చేయనున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న 'మా' సభ్యుల బాగోగుల కోసం వాటిని ఉపయోగించనున్నామన్నారు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ శనివారం ఉదయం నిర్వహించిన మీడియా సమావేశంలో మంచు మాట్లాడారు. మలేసియా వేదికగా జులై నెలలో వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సినీ పెద్దలతో చర్చించి.. వారి ఆశీస్సులు తీసుకుని తేదీని ప్రకటిస్తాం. ఈ మేరకు జులైలో షూటింగ్‌లకు మూడు రోజులపాటు సెలవులు ఇవ్వాలని కోరాం. దీనిపై ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు సానుకూలంగా స్పందించారు. దేశంలోని ఐదు అసోసియేషన్లతో 'మా' ఒప్పందం చేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమ ఘన కీర్తిని చాటి చెప్పేందుకే ఈ వేడుకల నిర్వహణ అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఇప్పుడు గొప్ప దశలో ఉంది. ఈ సమయంలో నటీనటులుగా ఉన్నందుకు గర్వపడుతున్నా. చిరంజీవికి పద్మవిభూషణ్ రావడం గర్వించాల్సిన విషయం అని మంచు తెలిపారు.

## జూన్‌లో డబుల్ ఇస్మార్ట్ విడుదల



మాస్ ఆడియన్స్‌ను ఎంతగానో మెప్పించిన చిత్రం 'ఇస్మార్ట్ శంకర్'. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని నటించిన ఈ సినిమాకు సీక్వెల్‌గా 'డబుల్ ఇస్మార్ట్' సిద్ధమైన సంగతి తెలిసిందే. దీని విడుదల తేదీపై రామ్ కామెంట్ చేశారు. ఈ చిత్రాన్ని ప్రకటించినప్పుడే మార్చి 8న విడుదలచేస్తామని వెల్లడించారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడంతో వాయిదా వేస్తున్నట్లు ఇటీవల తెలిపారు. తాజాగా రామ్ ఈ సీక్వెల్ విడుదల వివరాలను తెలిపారు. జూన్‌లో 'డబుల్ ఇస్మార్ట్'ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. అప్పటికి ఎన్నికల హడావిడి అంతా అయిపోతుందని.. అందుకే వాయిదా వేసినట్లు చెప్పారు. ఎట్టకేలకు రిలీజ్‌పై క్లారిటీ రావడంతో ఆయన ఫ్యాన్స్ సంతోషపడు తున్నారు. 2019లో విడుదలైన 'ఇస్మార్ట్ శంకర్' సూపర్ హిట్ కావడంతో దీన్ని హిందీతో సహా పలుభాషల్లో రీమేక్ చేశారు. అక్కడ కూడా విజయాన్ని అందుకుంది. అందుకే ఇప్పుడు డబుల్ ఇస్మార్ట్‌ను పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల చేయనున్నారు. చార్మి, పూరీ జగన్నాథ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. గతంలో ఈ సీక్వెల్ గురించి రామ్ మాట్లాడుతూ.. 'ఈ సారి వినోదం, యాక్షన్ అన్నీ డబుల్. మీ అందరికి డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వడానికి మేం తిరిగి వచ్చేశాం' అన్నారు.

## రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్



టాలీవుడ్ నటుడు గోపీచంద్ మరో సాహసం చేయబోతున్నాడు. ప్రభాస్‌కు 'రాధేశ్యామ్' వంటి భారీ డిజాస్టర్ సినిమాను ఇచ్చిన రాధాకృష్ణతో తన తర్వాతి సినిమా చేయనున్నాడు. రాధాకృష్ణ దర్శకుడిగా పరిచయం అయ్యింది గోపీచంద్ సినిమాతో అన్న విషయం తెలిసిందే. రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్ హీరోగా వచ్చిన చిత్రం జిల్. యూవీ క్రియేషన్స్ నిర్మించిన ఈ చిత్రం 2015లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా ఇచ్చిన విజయంతో ప్రభాస్‌తో రాధేశ్యామ్ సినిమా చేశాడు రాధాకృష్ణ. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. అయితే చాలారోజుల తర్వాత రాధాకృష్ణ ఓ సినిమా చేయబోతుండగా.. ఈ మూవీలో గోపీచంద్ హీరోగా నటించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ మూవీ స్టోరీ లైన్‌ను గోపీచంద్‌కు వినిపించగా అతడు ఓకే చేసినట్లు టాక్. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను కూడా యూవీ క్రియేషన్స్ నిర్మించనుంది.

## ఓటిటి బిజినెస్‌లోకి ఎన్టీఆర్



టాలీవుడ్ స్టార్ హీరోలు సినిమాలే కాకుండా ఇతర బిజినెస్‌ల్లోకి ఎంటర్ అవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మహేష్ బాబు, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్ థియేటర్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ సాధించారు. అయితే తాజాగా మరో స్టార్ హీరో మూవీ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఓటీటీ బిజినెస్‌లోకి ఎంటర్ అవుతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఓ ఓటీటీ సంస్థ తారక్ కు భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఓటీటీకి చెందిన నిర్వహాకులు టాక్ షో ఒకటి ప్రారంభిస్తున్నామని దీనికి హోస్ట్ గా తారక్ వ్యవహరించాలని కోరినట్లు టాక్. అయితే ఈ షోకు రెమ్యునరేషన్ ఇవ్వడమా లేదా ఓటీటీలో భాగస్వామ్యం ఇవ్వడమా అనే దానిపై చర్చ జరుగుతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై తారక్ నుంచే రెస్పాన్స్ రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. తారక్ ప్రస్తుతం కొరటాల శివతో దేవర అనే సినిమా చేస్తున్నాడు. ఈ చిత్ర దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా అనంతరం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాడు తారక్

## ఫ్యామిలీ స్టార్ మూవీ ప్రమోషన్స్ షురూ




రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే ఈ మూవీలో మృణాళ్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే మృణాళ్ కాకుండా మరో కొత్త కథనాయిక ఈ సినిమాలో నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో అమెరికన్ నటి 'మరిస్సా రోజ్ గార్డన్' ముఖ్య పాత్రలో నటించనున్నట్లు తెలుస్తుంది. అలాగే మజిలీ మూవీ హీరోయిన్ 'దివ్యాంశ కౌశిక్' ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ది గ్రేవ్, బ్లడ్ అండ్ బోన్, బ్లాక్ హార్ట్, వైల్డ్ సిటీ లాంటి చిత్రాలు మరిస్సాకి మంచి పేరు తెచ్చాయి. మైండ్ ఓవర్ మర్డర్ అనే టీవీ సిరీస్ కూడా ఆమెకి మంచి గుర్తింపు తీసుకోచ్చింది.కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఈ సినిమాలో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ కేయూ మోహనన్, సంగీతం: గోపీ సుందర్.

## మళ్లీ సినిమాలతో బిజీగా సాయిపల్లవి



సాయిపల్లవి నిజంగా టిపికల్ సౌతిండియన్. తను అందరిలాంటి ఆడపిల్ల కాదు. ఆమెలోని ఆత్మ విశ్వాసం.. ఆత్మగౌరవం.. నిజాయితీ.. ఆమె అందాన్ని రెట్టింపు చేస్తుంటాయి. సాటి తారలతో నిలబడితే ధృవతారగా మెరిసిపోతుంటుంది తను. అందుకే ఆమెకు అంతమంది అభిమానులు. 'గార్గి' తర్వాత సినిమాలకు విరామం ఇచ్చి, దేశంలోని పుణ్యక్షేత్రాలన్నీ తిరిగొచ్చిన ఈ బంగారుబొమ్మ.. ఇప్పుడిప్పుడే నిదానంగా మళ్లీ సినిమాలకు సైన్ చేస్తున్నది. తెలుగులో నాగచైతన్య 'తండేల్', తమిళంలో శివకార్తికేయన్ సినిమా ఇప్పటికే ఓకే చేసింది. అమిర్‌ఖాన్ కొడుకు హీరోగా రూపొందుతోన్న సినిమా ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేయనున్నది. ఇక నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న 'రామాయణం'లో సీతగా నటిస్తున్న విషయం తెలిసిందే. మొత్తంగా మళ్లీ సాయిపల్లవి బిజీబిజీ అయిపోయింది. ఇక అసలు విషయానికొస్తే.. నటిగా ఇప్పటికే అన్ని వర్గాల ప్రేక్షకులనూ మెప్పించిన సాయిపల్లవి, త్వరలో మెగా ఫోన్ పట్టనుందట. ఈ విషయాన్ని స్వయంగా ఆమే తెలిపింది. 'నాకు డైరెక్షన్ చేయాలనే ఆలోచన ఉంది. దానికోసం నా అభిరుచికీ, ఆలోచనకూ తగ్గట్టు ఓ కథ కూడా రాసుకుంటున్నాను. ప్రస్తుతం అది ఆలోచన మాత్రమే. మరి నా కథకు నిర్మాతలెవరో నాకే తెలియదు. నాకు తెలిశాక మీకు చెబుతా' అంటూ అందంగా నవ్వేసింది సాయిపల్లవి శంతామరై.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com